జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి గురువారం 27 ఆగస్టు 2026 సంపుటి : 17 సంచిక :42 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## పెరోల్..
# 40 ఏళ్లు పరార్



**హత్య కేసులో జీవిత ఖైదీ బాగోతం**

**పేరు మార్చుకుని ఉద్యోగం.. 'ఉత్తమ ఉపాధ్యాయుడు' అవార్డు.. చివరకు అరెస్టు**

**2013లో పదవీ విరమణ.. 2024లో అరెస్టు... పెరోల్‌పై బయటకు వచ్చి.. పెన్షన్ తీసుకునే వరకు...**

**నాలుగు దశాబ్దాలు పోలీసులకు చిక్కని జీవిత ఖైదీ వీరన్న కథ .. ఖైదీని పట్టుకోవడంలో అధికారుల వైఫల్యంపై హైకోర్టు ఆగ్రహం**

హైదరాబాద్:
ఒక హత్య కేసులో జీవిత ఖైదు.. జైల్లో గడిపింది కేవలం ఆరు నెలల ఏడు రోజులు.. పెరోల్‌పై బయటకు వచ్చి జైలుకు వెళ్లకుండా ఏకంగా 40 ఏళ్లకు పైగా అజ్ఞాత జీవితం.. పేరు మార్చుకుని ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం.. 'ఉత్తమ ఉపాధ్యాయుడు' అవార్డు.. చివరకు 73 ఏళ్ల వయసులో మళ్లీ అరెస్టు.. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామానికి చెందిన సందెల వీరన్న వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది. ఖైదీ నంబర్ 1567 వీరన్న కథ 1982లో మహబూబాబాద్‌లో ఓ పాన్‌షాప్ వద్ద జరిగిన ఘర్షణలో మార్వాడీ వ్యాపారి జవార్ పండరిని తూకం బాటుతో మోది హత్య చేశారు, అల్లర్ల కేసులో సందెల వీరన్న నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసులో వరంగల్ అదనపు జిల్లా కోర్టు 1983 జూన్ 9న అతడికి జీవిత ఖైదు విధించింది. అనంతరం వీరన్నను వరంగల్ సెంట్రల్ జైలులో (ఖైదీ నంబర్ 1567) ఉంచారు. మొత్తం శిక్షలో కేవలం 6 నెలల 7 రోజులు జైలు జీవితం గడిపిన ఆయన 1983 డిసెంబర్ 17న 30 రోజుల పెరోల్‌పై బయటకు వచ్చాడు. అనంతరం పెరోల్‌ను 1984 మార్చి 17 వరకు పొడిగించారు. మార్చి 18న తిరిగి జైలుకు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ తిరిగి వెళ్లలేదు. అక్కడి నుంచి మొదలైంది నాలుగు దశాబ్దాల 'పరారీ జీవితం'. హైకోర్టు రికార్డుల ప్రకారం 40 ఏళ్ల 58 రోజుల తర్వాత 2024 మే 16న వరంగల్ సెంట్రల్ జైలు ప్రత్యేక టాస్?కఫోర్స్ అతడిని పట్టుకుంది. అనంతరం వరంగల్ సెంట్రల్ జైలు మూసివేత కారణంగా చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించారు.

**పేరు మార్చుకుని ప్రభుత్వ టీచర్‌గా..**

ఇంతకాలం అధికారులకు చిక్కకుండా ఉన్న వీరన్న పేరు మార్చుకుని గుడివాడలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించినట్లు కోర్టు రికార్డుల్లో పేర్కొన్నారు. 2013లో పదవీ విరమణ చేశాడు. పెన్షన్ పొందుతున్నాడు. ఉద్యోగ కాలంలో 'ఉత్తమ ఉపాధ్యాయుడు' అవార్డు కూడా అందుకున్నట్లు పిటిషనర్ తరఫు వాదనలో నమోదైంది. 2013 నుంచి మహబూబాబాద్ జిల్లాలోనే నివసిస్తున్నప్పటికీ 2024 వరకు అధికారులు అతడిని పట్టుకోలేకపోయారు. స్వగ్రామమైన పెద్దముప్పారానికి అప్పడప్పుడు వచ్చేవాడని సమాచారం. వీరన్నను పట్టుకునేందుకు అధికారులు పలు దశల్లో ప్రయత్నాలు చేసినట్లు ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. 2012 నవంబర్ 19 నుంచి 2020 అక్టోబర్ 3 వరకు మహబూబాబాద్, వరంగల్ ప్రాంతాల పోలీసు అధికారులకు లేఖలు పంపినట్లు, చివరిగా తెలిసిన చిరునామా, సమీప గ్రామాల్లో గాలించినా ఆచూకీ లభించలేదని పేర్కొంది. ఎట్టకేలకు ప్రత్యేక టాస్?కఫోర్స్‌ను నియమించి అరెస్టు చేసినట్లు తెలిపింది.

## డీసీసీ పీఠానికి భీమ్‌భరత్ వైపు
# కార్యకర్తల మొగ్గు..




డీసీసీ ఎంపికపై క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ షురూ

నేతలు, కార్యకర్తలతో పీవీ మోహన్ ప్రత్యక్షంగా చర్చలు

మొయినాబాద్ భేటీతో డీసీసీ పీఠంపై త్వరత

## గల్లీలో గళం.. ఢిల్లీలో ప్రతిధ్వని

దళితుల సమస్యలు విన్న ఏఐసీసీ అబ్జర్వర్ పీవీ మోహన్

రాఖీ కట్టి.. తమ సమస్యలు పరిష్కరించాలని వేడుకున్న మహిళలు

మీ గళాన్ని ఢిల్లీ దాకా తీసుకెళ్తా.. పీవీ మోహన్ భరోసా

డీసీసీ పీఠం భీమ్‌భరత్‌కే ఇవ్వాలి. దళితుల ఏకగళం



## సొంతింటి కల సాకారం..
# అభివృద్ధికి కొత్త బాట



15వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు, సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులే లక్ష్యం

ఎమ్మెల్యే కాలే యాదయ్య

వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే

# సొంతింటి కల సాకారం.. అభివృద్ధికి కొత్త బాట

**15వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు, సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ప్రజలకు మెరుగైన మౌలిక వసతులే లక్ష్యం**

**ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే**






**చేవెళ్ల, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** పేదల సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో అభివృద్ధి పనులకు ఊపందుకుంది. వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటితో పాటు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే కాలే యాదయ్య బుధవారం ప్రారంభించారు. మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దండు మణెమ్మ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. దీంతో ఒకవైపు పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం కాగా, మరోవైపు స్థానికులకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం వన మహోత్సవ సందర్భంగా మోడల్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ సమత వెంకట్ రెడ్డి కమిషనర్ యాదగిరి కౌన్సిలర్లు సర్పంచులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డ మీది పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, కౌన్సిలర్లు ధవల్గారి గోపాల్ రెడ్డి, బక్కరెడ్డి మాధవి యాదిరెడ్డి, పైండ్ల మధుసూదన్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, అత్తెల్లి మనిషా అనంత్ రెడ్డి, మూడవత్ కృష్ణ నాయక్, తాళ్లపల్లి నర్సింలు, కో-ఆప్షన్ సభ్యుడు చాన్ పాషా, సర్పంచుల సంఘం అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ గుండన్న గారి ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తిప్పని గిరిధర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు భీమయ్య, మల్గారి మోహన్ రెడ్డి, రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, మాజీ ఉప సర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోలిపురం బల్వంత్ రెడ్డి, చౌదరి గారి జంగారెడ్డి, పలుగుట రామ్ రెడ్డి, మద్దెల చింటూ, మాజీ వైస్ ఎంపీపీ కర్ని శివప్రసాద్, మాజీ వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, గుడిమల్కాపూర్ డైరెక్టర్ పాండు యాదవ్, నాయకులు కమిటీ శశి, రవి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం మెయిన్ రోడ్డుపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ.. సమస్యను పరిష్కరించాలని కోల రవీందర్ ముదిరాజ్ డిమాండ్



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 26(ప్రజా జ్యోతి )** (సిఎంసి), సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, అధికారులారా ఈ యొక్క సమస్యను పరిష్కరించండి, సామాజిక పర్యావరణ ప్రేమికులు కోల రవీందర్ ముదిరాజ్ ఆవేదన, సూరారం మెయిన్ రోడ్ లో బస్ స్టాప్ వద్ద డ్రైనేజీ నీరు పొంగడం వేలాది వాహనాలు తిరిగే ఈ రోడ్డు వాహనదారులకు, నరకయాతన,ట్రాఫిక్ పోలీసులకు తీరని బాధ ఈ రోడ్డు వెంట ఆరు నెలల నుండి వేసే పైపులైన్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రక్కన ఉన్న పాత డ్రైనేజీ లైన్ డ్యామేజ్ అవ్వడంతో ఈ సమస్య ఉత్పన్నమైంది,, (గత ఏడాది కూడా రోడ్డు ఇటుపక్క నర్సాపూర్ టు బాలానగర్ వెళ్లే

పక్క రోడ్ లో ( వర్షపు నీటి) కాలువ నిర్మాణంలో నెలల తరబడి నిర్లక్ష్యంతో ప్రజలు తిరగబడడంతో, పై అధికారుల ఒత్తిడితో పని పూర్తి చేసినాడు,)దీనితో ప్రతిరోజు,ఉదయం, సాయంత్రం,కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతుంది ట్రాఫిక్ పోలీసులకు తలకు మించిన భారమవుతుంది, వాహనాల మెయింటినెన్స్ దారిన పోయే వారి పైన బురద, పడి బట్టలు కరాబవడం, ఇదే కాకుండా బస్ స్టాప్ ఎదురుగా ఆర్కే, ట్రాన్స్పోర్ట్, ముందర డ్రైనేజీ పైన కప్పు లేకపోవడం ప్రమాదకరంగా మారింది దానిపైన సిమెంట్ కప్పు మూతలు వేస్తున్నారు, ఇవి కాకుండా ఇనుపరాళ్లతో ఉన్న స్టీల్ మూత వేయాలి ఈ రోడ్డుపై వందల టన్నుల బరువైన భారీ, అతి భారీ వాహనాలు, తిరుగుతాయి, కావున అధికారులు ఆలోచించి ఈ సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరిస్తారని ఆశిస్తున్నాం

# తాండూరు ఎమ్మెల్యేను కలిసిన డాక్యుమెంట్ రైటర్ల బృందం

**మా జీవనోపాధికి భరోసా కల్పించారు**

**హర్షం వ్యక్తం చేసిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రైటర్లు**

**తాండూరు ఆగస్టు 26 ప్రజా జ్యోతి :-** తాండూరు మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసుకున్న డాక్యుమెంట్ రైటర్లు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జిలా పెంపకం తో పాటు తాండూరు సబ్ రిజిస్టర్ పరిధిలో గతంలో ఉన్న మార్కెట్ విలువ కంటే అధికంగా రిజిస్ట్రేషన్ చార్జీ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పారు. ఇట్టి విషయంపై ఎమ్మెల్యేను సంప్రదించగా సానుకూలంగా స్పందించి ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కు రుణపడి ఉంటామని చెప్పారు. భూముల మార్కెట్ విలువలను తగ్గించాలని ఎమ్మెల్యేకు పలుమార్లు విజ్ఞప్తి కూడ చేశామన్నారు. మా విజ్ఞప్తిని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ద్వారా సంబదిత మంత్రితో మాట్లాడి పెరిగిన రిజిస్ట్రేషన్ల ధరలను స్థిరంగా (పాత చార్జీలు) ఉండే విధంగా పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు.ప్రజల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం చొరవ చూపిన ఎమ్మెల్యేను తాండూరు డాక్యుమెంట్ రైటర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి,తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.



# గండి మైసమ్మలో ఘనంగా సచిన్ టైర్స్ నూతన షోరూం ప్రారంభం



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 26(ప్రజా జ్యోతి )** గండి మైసమ్మ చౌరస్తాలోని పిస్తా హౌస్ పక్కన సచిన్ టైర్స్ నూతన షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ హాజరై షోరూంను ప్రారంభించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, సచిన్ టైర్స్ నూతన షోరూం విజయవంతంగా కొనసాగాలని, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాము గౌడ్, రాఘవేందర్ గౌడ్, ప్రేమ్ పటేల్, ఉదయ్ గౌడ్, సాయికుమార్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నిజమైన పేదవారికే ఇందిరమ్మ ఇల్లు

**మండలంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బీఎంఆర్**




**తాండూరు ఆగస్టు 26 ప్రజా జ్యోతి :-** రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్న హామీని నెరవేర్చమని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రోజు తాండూరు మండలం ఓగిపూర్ గ్రామానికి చెందిన జట్టి అంజమ్మ, కరణ్‌కోట్ గ్రామానికి చెందిన డప్పు స్వరమ్మ, పర్తు ప్రమీల, సుల్తాన్ బేగం లు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం లో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి రాఖీ పౌర్ణమి పరిష్కరించుకొని రాఖీ కట్టి అభిమానాన్ని చాటుకున్నారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తరబడి ఎదురుచూసిన పేదల సొంతింటి కల సాకారం కావడంతో లబ్ధిదారులు ఆనందంగా ఉండటం సంతోషకరమని చెప్పారు. తాండూర్ నియోజకవర్గం లోని ఎంతోమంది ఇల్లు లేని పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని రూపొందించింది అని చెప్పారు. పేద కుటుంబాలకు సొంతింటిని నిర్మించుకోవడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టారని చెప్పారు. అనంతరం పలువురు లబ్ధిదారులు మా అన్నయ్యగా మాకు సొంతింటి కలను నిజం చేసినట్లు భావిస్తూ, ఆత్మీయతకు ప్రతీకగా ఎమ్మెల్యే బీఎంఆర్ కు లబ్ధిదారులు రాఖీ కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కరణ్ కోట్ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు రాజ్ కుమార్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, ఓగిపూర్ సర్పంచ్ నారాయణ, కరణ్ కోట్ ఉప సర్పంచ్ తుపాకుల బసప్ప, ఓగిపూర్ ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాండూర్ మండల మాజీ ఎంపీపీ శరణు బసప్ప,హర్షవర్ధన్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి మల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజు రెడ్డి, ఉదయ్ భాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు అనిల్,ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి, సహానం, పరస్పర గౌరవం, పేదల పట్ల దయ, మానవ సేవ భావాలను చాటేదే మిలాద్ ఉన్ నబీ పండుగ : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 26(ప్రజా జ్యోతి )** 126 – జగద్గిరిగుట్ట డివిజన్ మగదుమ్ నగర్ లో మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రవక్త మహమ్మద్ (స) బోధించిన శాంతి, సహనం, పరస్పర గౌరవం, పేదల పట్ల దయ, మానవ సేవ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

మిలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్‌లోని ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు."ప్రేమ, శాంతి, కరుణ -- ప్రవక్త మహమ్మద్ (స) చూపిన మానవతా మార్గం" అనే సందేశంతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వరా దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎండి. ఆజం, సీనియర్ నాయకులు సయ్యద్ సాజిద్, పాషా, ఖయ్యుమ్, మహమ్మద్ మెహెమూద్, మహమ్మద్ అన్వర్, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ సోహెల్, ఎస్.కె. జావీద్, మహమ్మద్ ఖదీర్, మహమ్మద్ అక్బర్, సయ్యద్ జలీల్, సురేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్-2026లో కీలక ఘట్టం -- నేడు గ్రామ సభలు, వార్డు సభలు..

**పరిగి నియోజకవర్గంలోని 305 పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితా బహిరంగ పరిశీలన -- అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదు లక్ష్యం**

**పరిగి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమంలో భాగంగా పరిగి అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా నేడు గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించనున్నారు. చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ తెలంగాణ ఆదేశాల మేరకు పరిగి, పూడూర్, దోమ, కుల్కచర్ల, చౌడాపూర్, మహమ్మదాబాద్, గండీడ్ మండలాలతో పాటు పరిగి మున్సిపల్ పరిధిలోని మొత్తం 305 పోలింగ్ స్టేషన్లలో ఈ సమావేశాలు జరగనున్నాయి.

ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో ఇది అత్యంత కీలక దశగా ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ స్టేషన్లలో నిర్వహించే ఈ సభల్లో ఆగస్టు 17న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రజల ముందుంచి బహిరంగంగా పరిశీలిస్తారని, సభల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ముసాయిదా ఓటర్ల జాబితాలోని ప్రతి ఓటరు పేరును క్రమపద్ధతిలో చదివి వినిపించి జాబితాలో పేరు లేని అర్హులైన భారతీయ పౌరులను గుర్తించి, వారి వివరాలను నమోదు చేస్తామని అన్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకునే యువతను గుర్తించి, ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవసరమైన మార్గదర్శకాలు అందిస్తానని తెలిపారు. అదేవిధంగా ఓటర్ల జాబితాలో పేరు, వయస్సు, చిరునామా లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నవారు ఫారం-8 ద్వారా సవరణలు చేసుకునే అవకాశం కల్పించి, మరణించినవారు ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోయినవారు లేదా ఓటరుగా నమోదుకు అనర్హులైన వ్యక్తుల వివరాలను గుర్తించి, వాటిపై ఫారం-7 ద్వారా అభ్యంతరాలు స్వీకరించనున్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ కొనసాగనున్న నేపథ్యంలో గ్రామ సభలు, వార్డు సభల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రతి అర్హ ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన పత్రాలు, దరఖాస్తు విధానాలపై బీఎల్ఓలు వివరిస్తారని తెలిపారు.




ఈ సందర్భంగా బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు గ్రామ సభల నిర్వహణకు సంబంధించిన ప్రొసీడింగ్స్, హాజరు వివరాలు, ఫోటోగ్రాఫిక్ ఆధారాలు నమోదు చేసి భద్రపరచాలని ఎన్నికల అధికారులు ఆదేశించారు. అలాగే అన్ని పోలింగ్ స్టేషన్లలో సభలు సజావుగా జరిగేలా తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు అలాగే ఇతర సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టనున్నారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిగిలిపోకుండా చూడడమే లక్ష్యమని, ప్రజలు పెద్ద ఎత్తున గ్రామ సభలు, వార్డు సభల్లో పాల్గొని ఓటర్ల జాబితాను పరిశీలించాలని ఎన్నికల నమోదు అధికారి సూచించారు.

# శ్రీ మహంకాళి,శ్రీ పోచమ్మ దేవతల ప్రతిష్ఠా మహోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**ఉప్పల్,ఆగస్టు26(ప్రజాజ్యోతి)** నాగోల్ డివిజన్-29 ఎల్.బి.నగర్ పరిధిలో నిర్వహించిన శ్రీశ్రీ మహంకాళి, శ్రీశ్రీ పోచమ్మ దేవతల నూతన దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధీశ్వరులు పరమహంస పరివ్రాజకులు అనంత శ్రీ విభూషిత జగద్గురు శ్రీ శ్రీ శ్రీ అభినవోద్దండ విద్యా శంకర భారతీ స్వామివారి ఆశీస్సులతో,వారి పర్యవేక్షణ లో ప్రతిష్ఠా మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నాగోల్ గ్రామంతో పాటు తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ శ్రీ యెగ్గ మల్లేశం హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ మహోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చర్చిగాగిల్లాపూర్‌లో రూ.40.50 లక్షలతో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 26(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ డివిజన్ పరిధిలోని చర్చిగాగిల్లాపూర్ (214)లో రూ.40.50 లక్షల నిధులతో చేపట్టనున్న స్మశాన వాటిక అభివృద్ధి పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు. రూ.40.50 లక్షలతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనుల ద్వారా స్మశాన వాటికలో అవసరమైన మౌలిక వసతులు మెరుగుపడనున్నాయని తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కల మల్లేష్ యాదవ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొట్ల విజయ్ కుమార్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెవిటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, కావలి శశి కుమార్, ఆకుల ప్రేమ్, శ్రీకర్ రెడ్డి, మైనార్టీ నాయకులు నయీమ్,



మహేందర్ యాదవ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మదర్ థెరిసా సేవారత్న పురస్కారాల ప్రదానం: తాడి బోయిన రామస్వామి

**శేరిలింగంపల్లి,ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాదాపూర్ లోని స్వాతి హైస్కూల్‌లో నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్యక్షత వహించారు.ముందుగా మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాలలు వేసి, క్రొవ్వొత్తులు వెలిగించి ఘనంగా అంజలి ఘటించారు. ?కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్‌సీయూ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు,అతిథిగా రాగం మల్లికార్జున యాదవ్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... మదర్ థెరిసా జీవితంలోని పలు అరుదైన, స్ఫూర్తిదాయకమైన కోణాలను ఆవిష్కరించి, ఆమె సేవకు ప్రతిరూపంగా వ్యాఖ్యానించారు.మదర్ థెరిస్సా తన జీవితాన్ని పేదలు,అనాథలు, రోగుల సేవ కోసం అంకితం చేసిన ఒక గొప్ప మానవతావాది అని ఆయన వివరించారు మానవ సేవే మాధవ సేవ అనే సూత్రాన్ని నమ్మి, సమాజంలో అట్టడుగున ఉన్న వారి కోసం ఆమె ఎనలేని కృషి చేశారని చెప్పారు.1950లో కేవలం 13 మంది సభ్యులతో,సాధారణ నీలం అంచు తెల్లటి చీరతో 'మిషనరీస్ ఆఫ్ చారిటీ'ని స్థాపించి,దాన్ని వందలాది దేశాలకు విస్తరించిన ఆమె ప్రయాణం అనన్యసామాన్యమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా మరణశయ్యపై ఉన్న అనాథలు, పేదలు రోడ్ల పక్కన దిక్కులేకుండా చనిపోకూడదనే ఉద్దేశ్యంతో కాళీఘాట్ లో ఆమె స్థాపించిన నిర్మల్ హృదయ్‌అలాగే అనాథ పిల్లల కోసం ఏర్పాటు చేసిన శిశు భవన్ లాంటి సంస్థలు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనాలు అని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మదర్ థెరిస్సా సేవలను గుర్తు చేశారు.సభాధ్యక్షత వసహించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ... సమాజంలో మానవసేవే మాధవసేవగా భావించి వివిధ రంగాల్లో అంకితభావంతో పనిచేస్తున్న వారికి సేవారత్న పురస్కారాలు అందిస్తున్నామని చెప్పారు.మదర్ థెరిస్సా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె స్థాపించిన సంస్థల ద్వారా దయ, కరుణ, సేవాభావం నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని స్వాతి హైస్కూల్ ప్రిన్సిపాల్ చంద్రిక పేర్కొన్నారు.ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశేషమైన సేవలందించిన కింది సేవామూర్తులకు అతిథుల చేతుల మీదుగా సేవారత్న అవార్డులను (దుశ్శాలువ, జ్ఞాపిక, పగిడి, తాంబూలంతో) సత్కరించి ప్రదానం చేశారు. ఎం.అరుణ, ఎం. వెంకటరావు, ?డాక్టర్ కె. అరుణశ్రీ, ?డాక్టర్ రాజ్ కుమార్



లట్టుపల్లి (జాయ్ ఫౌండేషన్) జి.ఎస్.డి. గుప్తా (షిరిడీ సాయిబాబా అసోసియేషన్,రిటైర్డ్ బీహెచ్‌ఈఎల్ ఏజీఎం) లకు పురస్కారాలను అందించారు.?తమకు తగిన గుర్తింపు లభించడం పట్ల పురస్కార గ్రహీతలు ఆనందం వ్యక్తం చేస్తూ,ఈ ప్రోత్సాహంతో మరింత మందికి స్ఫూర్తినిచ్చేలా పనిచేస్తామని కృతజ్ఞతలు తెలిపారు.?ఈ కార్యక్రమంలో స్వాతి హైస్కూల్ ప్రిన్సిపాల్ చంద్రిక,కొత్తపల్లి కోటేశ్వరరావు, డా.రామన్న,డి.వి.కె. రావు,సుబ్బారావు,వాణీ సాంబశివరావు, విష్ణు ప్రసాద్,పాలం శీను, శివరాం రెడ్డి, బాలన్న,డా.సాంబశివరావు,తెలుగు శాంతి కుమార్, డా.లతాగుప్తసత్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబి పర్వదినం సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు

రామంతాపూర్ కేసిఆర్ నగర్‌లో మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇస్లాం మత ప్రవక్త హజ్రత్ మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే మిలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.రామంతాపూర్‌లోని కేసిఆర్ నగర్‌లో నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి పర్వదిన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోదరభావం, శాంతి, సహనం, ప్రేమ, కరుణ వంటి మానవీయ విలువలను ప్రబోధించిన హజ్రత్ మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని అన్నారు. ఆయన బోధనలు సమాజంలో శాంతి, ఐక్యత, పరస్పర గౌరవాన్ని



పెంపొందించేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రజలందరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, సౌభ్రాతృత్వం, సమృద్ధి తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దీ=జా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే యుపిఐ పేమెంట్స్ విప్లవాత్మక మార్పు చారిత్రాత్మక విజయం

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** దేశవ్యాప్తంగా యుపిఐ పేమెంట్స్ పద్ధతిని ప్రవేశపెట్టి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ లో నిర్వహిస్తున్న చిరు వీధివ్యాపారులు కూరగాయల మార్కెట్ సందర్శించిన ...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం, మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ డిజిటల్ ఇండియా పేరుతో తీసుకొచ్చిన చారిత్రాత్మక నిర్ణయం యుపిఐ పేమెంట్స్ పై కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు చిదంబరం ఎద్దేవ చేస్తూ టి షాపులు,కూరగాయల వ్యాపారులు,చిన్న కిరాణా షాపుల కు మెషిన్స్ ఎవరిస్తారు, ఇంటర్నెట్ ఎవరిస్తారు, వైఫై ఇక్కడ ఉంటుంది,ఇది ఒక తప్పుడు నిర్ణయం అన్నారని, కానీ ఇప్పుడు 10 సంవత్సరాల తర్వాత చూస్తే ప్రతి చిన్న కూరగాయలు,టి,బట్టల షాప్ ,ప్రతి పెద్ద వ్యాపారి యుపిఐ పేమెంట్స్ వాడుతున్నారని, తెలియజేసేందుకు నేను స్వయంగా కూరగాయలు అమ్మే దగ్గర కు వెళ్ళి స్వయంగా కూరగాయలు కొని యుపిఐ పేమెంట్ చేయడం జరిగిందని,చాయ్ దుకాణం వద్ద టీ కొని యుపిఐ పేమెంట్ చేయడం జరిగిందని వాళ్ళని అక్కడ ఉండే వినియోగదారులను కనుక్కుంటే చాలా ఉపయోగకరం గా ఉందని ఇంతకు ముందు చిన్న చిన్న షాపు లకు వెళ్ళినప్పుడు చిల్లర కోసం చాలా ఇబ్బందులు ఉండేవని ఇప్పుడు అలాంటివి ఏమి లేవని తెలియజేశారన్నారు, విప్లవాత్మక నిర్ణయానికి చరిత్రాత్మక విజయమని కొనియాడారు,దేశంలో ప్రతి ఒక్కరు యుపిఐ పేమెంట్స్ వాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కూడా వాడుతున్నారని ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశం కోసం తీసుకొచ్చే నిర్ణయాలు, మార్పుల పై విమర్శలు ఎద్దేవ చేసేముందు ఆలోచించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి, ఎల్లారెడ్డి,ఎయిర్టెల్ వెంకటేష్, రమేష్ యాదవ్, వెంకటేష్,స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కష్టకాలంలో రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం

గంగపుత్ర కుటుంబాలకు అండగా సహాయనిధి ఫౌండేషన్

**హైదరాబాద్, ఆగస్ట్ 26 (ప్రజా జ్యోతి) :** గంగపుత్ర కుటుంబాల్లో ఆపద సమయంలో అండగా నిలిచే లక్ష్యంతో గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం, సహాయనిధి ఫౌండేషన్ రెండు బాధిత కుటుంబాలకు మొత్తం రూ.80 వేల ఆర్థిక సహాయం అందజేసింది. అకాల మరణం చెందిన ఆరేపల్లి గ్రామానికి చెందిన బింగి నర్సయ్య కుటుంబానికి సంఘం తరఫున రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కష్టకాలంలో మనోధైర్యంగా ఉండాలని సంఘం నాయకులు కోరారు. అదేవిధంగా ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కాలుకు శస్త్రచికిత్స అనంతరం కాలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిన మేడి రాజేందర్ కుటుంబానికి వైద్య ఖర్చుల కోసం రూ.30 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు బింగి రాజు, గంగపుత్ర కడెం మండల అధ్యక్షులు మేడి రాజేందర్, జుంబర్తి మల్లేష్, జుంబర్తి నరేందర్, జుంబర్తి కృష్ణ, గుమ్ముల నరేష్, అసంపెల్లి మధుకర్, జుంబర్తి నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## శాంతి, సోదరభావానికి ప్రతీక మిలాద్-ఉన్-నబీ

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్





మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**కొత్తూరు ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)** కొత్తూర్ మండలం జె.పి. దర్గాలో మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దర్గా నుంచి నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ ర్యాలీలో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి నడిచారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, ప్రేమ, దయ, సోదరభావం వంటి విలువలు సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రజలందరూ ఐకమత్యంతో, పరస్పర గౌరవంతో జీవిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభ్రాతృత్వాన్ని తీసుకురావాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలిత గోపాల్ నాయక్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్,మాజీ సర్పంచ్ మిట్టు నాయక్,మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ళ యాదగిరి,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ రవీందర్ నాయక్,నాయకులు తస్లీమ్,రవి కుమార్,యాదగిరి,పాపయ్య యాదవ్,గోపి నాయక్,రాఘవేందర్,రాము నాయక్, మోహన్,మల్లేష్,ముఖీద్, హనుమంతు,సోమ్లా నాయక్,లింగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో ఘనంగా మదర్ థెరిస్సా 116వ జయంతి

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** భారతరత్న మదర్ థెరిస్సా 116వ జయంతి సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి చౌరస్తాలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. మదర్ థెరిస్సా సేవా, కరుణ, త్యాగ స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆమె చూపిన మార్గంలో నడుస్తూ సమాజ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళీ ముదిరాజ్, రేమండ్ హార్‌వుడ్, నరేష్, డెంజిల్, ప్రభు, ఆంథోనీ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో ఘనంగా మదర్ థెరిస్సా 116వ జయంతి

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** భారతరత్న మదర్ థెరిస్సా 116వ జయంతి సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి చౌరస్తాలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. మదర్ థెరిస్సా సేవా, కరుణ, త్యాగ స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆమె చూపిన మార్గంలో నడుస్తూ సమాజ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళీ ముదిరాజ్, రేమండ్ హార్‌వుడ్, నరేష్, డెంజిల్, ప్రభు, ఆంథోనీ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ్ నగర్ కాలనీ ఫేజ్ -2 కు పొరుగు కాలనీల డ్రైనేజ్ కనెక్షన్ కలపొద్దు

**శ్రీరామ్ నగర్ కాలనీ ఫేస్ -2 లో ప్రస్తుత డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం**

**మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లుగా సమస్యను మరింత జటిలం చేయొద్దు**

**అధికారులకు శ్రీరాం నగర్ కాలనీ ఫేస్-2 కాలనీవాసుల విజ్ఞప్తి**

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)** మూలిగే నక్కపై తాటి పండు పడ్డచందంగా అసలే కాలనీలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండి ఇబ్బందులు పడుతుంటే పొరుగు కాలనీలా డ్రైనేజ్ పైప్ లైన్ ను అవుట్ లేట్ లేని తమ కాలనీలోని డ్రైనేజ్ పైప్ లైన్ కు కలిపితే తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని నాగోల్ సర్కిల్ పరిధిలోని పసుమాముల శ్రీరామ్‌నగర్ కాలనీ ఫేజ్--2 కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ నగర్ కాలనీ ఫేస్-2 సంక్షేమ సంఘం అధ్యక్షులు జె. శ్రీధర్ మాట్లాడుతూ ఇప్పటికే డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దీనికి తోడు పొరుగు కాలనీల డ్రైనేజీ లైన్లను తమ కాలనీ డ్రైనేజీకి అనధికారికంగా అనుసంధానం చేస్తే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ పైప్ లైన్ కనెక్షన్ తమ కాలనీలోని డ్రైనేజ్ కు అనుసంధానం చేయకుండా ప్రత్యామ్నాయ మార్గం ఆలోచించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని నాగోల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సంపత్ కుమార్ ను ఆయన కార్యాలయంలో కలుసుకొని వినతి పత్రం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.కాలనీకి ప్రస్తుతం ఉన్న ప్రధాన డ్రైనేజీ అవుట్‌లెట్, పైప్‌లైన్లు పూడికతో నిండిపోయి మురుగునీరు సక్రమంగా ప్రవహించడం లేదని,తమ కాలనీ నుంచి వెలువడే మురుగునీటినే పూర్తిస్థాయిలో తరలించలేని పరిస్థితి ఉన్నప్పుడు, పొరుగు కాలనీల నుంచి అదనపు మురుగునీటిని ఇదే లైన్‌కు మళ్లించడం వల్ల డ్రైనేజీలు పొంగిపొర్లే ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు.

**అక్రమంగా పనులు చేపడుతున్నారంటూ..**

పొరుగు కాలనీలకు చెందిన వారు లేదా కాంట్రాక్టర్లు కొత్తగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ మురుగునీటి లైన్‌ను తమ కాలనీ డ్రైనేజీ వ్యవస్థకు అనుసంధానం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఎలాంటి నిబంధనలు పాటించకుండా బయటి ప్రాంతాల డ్రైనేజీని తమ కాలనీ లైన్‌కు కలిపితే వీధుల్లో మురుగునీరు నిలిచి తీవ్ర దుర్వాసన, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తడంతోపాటు ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**వెంటనే పనులు నిలిపివేయాలి**

తమ కాలనీ డ్రైనేజీకి ఇతర కాలనీల నుంచి ఎలాంటి అనధికారిక కనెక్షన్ ఇవ్వకుండా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రస్తుతం జరుగుతున్న అనుమానాస్పద డ్రైనేజీ పనులను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వెంటనే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా శ్రీరామ్‌నగర్ కాలనీ ప్రధాన డ్రైనేజీ అవుట్‌లెట్‌ను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూడికను తొలగించి మురుగునీరు సజావుగా వెళ్లేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని జీహెచ్‌ఎంసీ తనిఖీ బృందాన్ని పంపించి పరిస్థితిని పరిశీలించి



శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

**అధికారుల స్పందన కోసం కాలనీవాసుల ఎదురుచూపులు**

డ్రైనేజీ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని శ్రీరామ్‌నగర్ కాలనీ ఫేజ్--2 వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరుతున్నారు.అసోసియేషన్ అధ్యక్షుడు జె. శ్రీధర్, ఉపాధ్యక్షుడు కె. బాలరాజు, ప్రధాన కార్యదర్శి జి. భాస్కర్‌రెడ్డి, జాయింట్ కార్యదర్శి ఎస్. శంకర్, కోశాధికారి బి. నాగరాజుతో పాటు ఈసీ సభ్యులు పి. రాజీవ్‌రెడ్డి, పూర్ణచందర్‌గౌడ్, కోటేశ్వర్‌రావు, బి. అశోక్ తదితరులు ఈ వినతిని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# ధర్మపురి కాలనీలో జోనల్ కమిషనర్ రాధిక గుప్తా సుడిగాలి పర్యటన

**ఉప్పల్,ఆగస్టు26,ప్రజాజ్యోతి:** చిల్కానగర్ డివిజన్ జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మరియు ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు పెండింగ్ పనుల,కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం తో ధర్మపురి కాలనీలోని బాక్స్ డ్రైన్ పనులను, సీసీ రోడ్ మరియు శానిటేషన్ నిర్వహణ అధ్వానంగా ఉందని జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కు తెలపడం జరిగింది, దానికి స్పందనగా జోనల్ కమిషనర్ రాధిక గుప్తా వారి సిబ్బందితో కలిసి ధర్మపురి కాలనీలో సుడిగాలి పర్యటన చేశారు. బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మరియు ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాధిక గుప్త కు సుమారు 8 నెలల నుంచి బ్యాంక్ డ్రైన్ పనుల కాంట్రాక్టర్ పెండింగ్ పెడతా ఉన్నాడని దానితో ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వారికి తెలపడం జరిగింది. అదేవిధంగా కాలనీలో పలుచోట్ల ముఖ్యంగా చౌరస్తా లలో గార్బేజ్ డంపింగ్ చేపడుతున్నారని, శానిటేషన్ సిబ్బందికి ఎంత చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కనీసం స్లీపింగ్ కూడా వీధులలో సరిగ్గా చేయట్లేదని జోనల్ కమిషనర్ కు తెలపడం జరిగింది. జోనల్ కమిషనర్ రాధిక గుప్త స్పందిస్తూ కాంట్రాక్టర్లతో వెంటనే పనులు ప్రారంభించే విధంగా అన్ని చర్యలు చేపడతానని తెలుపుతూ,నిలిచిపోయిన బాక్స్ డ్రైన్ పనులను వెంటనే చేపట్టాలని వీలైనంత త్వరలో బాక్స్ డ్రైన్ పనులను పూర్తి చేసి దానిపై సీసీ రోడ్డు నిర్మించాలని కాంట్రాక్టర్ ని ఆదేశించడం జరిగింది శానిటేషన్ డిపార్ట్మెంట్



వారికి ఎక్కడ కూడా రోడ్లపై చెత్త కనపడకుండా ఉండే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని క్రమం తప్పకుండా వీధులలో సుల్లి జరగాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని వారిని ఫోన్ ద్వారా మాట్లాడుతూ హెచ్చరించడం జరిగింది. అభ్యర్థించిన వెంటనే స్పందిస్తూ కాలనీకి విచ్చేసి వీలైన త్వరలో పనులు చేపట్టే విధంగా అన్ని చర్యలు చేపడతానన్న జోనల్ కమిషనర్ రాధిక గుప్త కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఈ వెన్నెల గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్, రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పర్వేసింగ్, ఎస్ వి శర్మ, మాణిక్ ప్రభు, సాబీర్ భాష, కాలనీ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

# కుంట్లూర్‌లో మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో గ్యారాల శ్రీనివాస్ గౌడ్

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)** నాగోల్ సర్కిల్ పరిధిలోని కుంట్లూర్ భూదాన్ కాలనీలో బుధవారం మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన సహపంక్తి విందులో ముస్లిం సోదరులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా గ్యారాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం, మానవతా విలువలను చాటిచెప్పే పవిత్రమైన రోజని అన్నారు. మహ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, కరుణ, పరస్పర గౌరవం, సోదరభావం వంటి విలువలు సమాజానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు అందరితో సోదరభావంతో మెలగడం అభినందనీయమన్నారు. మిలాద్ -ఉన్-నబీ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పర్వదినం సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను మరింత బలోపేతం చేయాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు



వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కుంట్లూర్‌లో అన్ని వర్గాల ప్రజలు పరస్పర స్నేహభావంతో పండుగలను జరుపుకోవడం సామాజిక ఐక్యతకు నిదర్శనమని అన్నారు.కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఎస్ కె లాల్ మహమ్మద్, ముస్లిం సోదరులు, నిర్వాహకులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవక్త బాటలో.. మానవతా స్ఫూర్తి

**పండ్లు పంచి.. ప్రేమ, కరుణ సందేశాన్ని చాటిన చేవెళ్ల మైనారిటీలు**





**చేవెళ్ల ఆగస్టు 26(ప్రజా జ్యోతి):** మిలాద్ ఉన్ నబీ సందర్భంగా మహమ్మద్ ప్రవక్త చూపిన ప్రేమ, కరుణ, మానవతా మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకొని చేవెళ్ల మండల మైనారిటీలు సేవా కార్యక్రమం నిర్వహించారు. బుధవారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి, పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు, కస్తూర్బా బాలికల వసతి గృహంలోని విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు. రోగులు, విద్యార్థినులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు ఫరీన్ ఖదీర్ పాషా మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, కరుణ, మానవతా విలువలను సమాజంలో ఆచరించడమే మిలాద్ ఉన్ నబీ వేడుకల ప్రధాన స్ఫూర్తి అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, బాధితులకు భరోసా ఇవ్వడమే నిజమైన సేవ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ రిపోర్టర్ సిరాజుద్దీన్, హాజీ, నజీమ్, చోటు, అక్బర్, రఫీ, నవీద్, ఖలేద్, జమ్మూ, సలీం, నాహేద్, ఖాజా పాషా, రెహమాన్, అబ్దుల్ ఘని, కో-ఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, ఫయాజ్, జాహేద్, మసరత్, ఇస్మాయిల్, రియాజ్, రఫీఖ్, ఫైమీద్, హామీద్ షరీఫ్, ఖాజా, లయిక్, ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై హెచ్ఎంటి డివిజన్ కాంగ్రెస్ కమిటీ రివ్యూ మీటింగ్



**ఉప్పల్,ఆగస్టు26,ప్రజాజ్యోతి:** ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు మహేష్ యాదవ్ అధ్యక్షతన ఎస్ఐఆర్ రివ్యూ మీటింగ్ హాజరైన హెచ్ఎంటి డివిజన్ కో ఆర్డినేటర్లు సుధాకర్ రెడ్డి చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీలైనంత త్వరగా డివిజన్ కమిటీలను పూర్తి చేయాలని ఆదేశాలు,రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 డ్రాఫ్ట్ ఓటర్ లిస్టుపై డివిజన్ లో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ రివ్యూ మీటింగ్ లో నేతలకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఎస్ఐఆర్ డ్రాఫ్ట్ లిస్టులో పేర్లు లేని వారు సంబంధిత బీఎల్ఓ దృషికి తీసుకెళ్ళాలని కోరారు. పేర్లు, అడ్రస్, ఇతర వివరాలు తప్పుగా నమోదైతే సవరించుకోవాలని సూచించారు ఇందుకు గాను కాంగ్రెస్ బీఎల్ఏలు ఓటర్లకు సహాయం చేయాలని, ఏ ఒక్క అర్హులైన ఓటరు తమ ఓటు హక్కు కోల్పోకుండా క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు, మరోవైపు, హెచ్ఎంటి డివిజన్ లో కమిటీల నియామకాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని డివిజన్ కో-ఆర్డినేటర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి డివిజన్ పరిధిలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# రామంతపూర్ బగాయతులో రహదారులపై పేరుకుపోయిన చెత్త

**రహదారులను శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశం**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,ఆగస్టు26,ప్రజాజ్యోతి:**రామంతాపూర్ బగాయత్ ప్రాంతంలోని కేసిఆర్ నగర్ దగ్గరలో రహదారులపై పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన ఎమ్మెల్యే, ప్రాంతంలో పరిశుభ్రతకు ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. చెత్త సేకరణ పనులను క్రమం తప్పకుండా నిర్వహించి, రోడ్లపై చెత్త పేరుకుపోకుండా చూడాలని అధికారులతో పాటు రాంకీ సంస్థ ప్రతినిధులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రామంతాపూర్ బగాయత్ ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సూచించారు.
బడ్ల నుండి కింద పోయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితాలపై నేడు గ్రామసభలు

**తహసిల్దార్ అయ్యప్ప**

**ఓటర్ల జాబితాలను చదివి వినిపించనున్న బిఎల్వోలు**

**ఫారం 06 ద్వారా కొత్త పేర్లు నమోదు చేసుకోవచ్చు**

**తప్పులుంటే ఫారం 08 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి**

**ఫారం 07 ద్వారా అనర్హుల తొలగింపుకు దరఖాస్తులు**

**తుది ఓటరు జాబితాలకు వేదిక కానున్న గ్రామసభలు**

**యాచారం, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** అర్హులను జాబితాలో ఉంచేలా అనర్హులను జాబితాలో నుంచి తొలగించేలా తద్వారా అర్హులందరి పేర్లు తుది ఓటరు జాబితాలో ఉండేలా గ్రామసభల వేదికల ద్వారా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ ఓటరు జాబితా (సర్) పై నేడు అన్ని గ్రామ పంచాయతీల్లో పోలింగ్ స్టేషన్ల వారిగా గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ అయ్యప్ప చెప్పారు. జూన్ 25 నుంచి చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఓటరు జాబితా (సర్) ముసాయిదా వివరాలను నేడు ఈ గ్రామసభల్లో వెల్లడించనున్నారని చెప్పారు. గ్రామసభల్లో బిఎల్ఓ లంతా ముసాయిదా జాబితాలను చదివి వినిపిస్తారని చెప్పారు. జాబితాలో అర్హుల పేర్లు నమోదు కాకపోతే ఫారం 6 ద్వారా కొత్తగా నమోదు చేసుకోవచ్చని, వివరాల్లో ఏమైనా తప్పులు దొర్లితే ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, అనర్హుల పేర్లు నమోదు అయితే అభ్యంతరాలు తొలగింపుకు ఫారం 7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, బిఎల్వోలు వాలంటీర్లు ఓటర్లంతా గ్రామ సభల్లో పాల్గొని మెరుగైన సమగ్ర ఓటర్ జాబితాలకు సహకరించాలని కోరారు.



# పట్టుతో లక్షల్లో లాభం యువ రైతులను అభినందించిన వ్యవసాయ కార్యదర్శి

పట్టు పరిశ్రమతో కోరింతకుంట గ్రామ యువ రైతుల విజయగాథ

పట్టు పరిశ్రమ రైతులకు అండగా ఉంటాం

రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్

**తలకొండపల్లి ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని కొరింతకుంట తండాలో పట్టు పరిశ్రమను చేపట్టి అధిక లాభాలు గడిస్తున్న యువ రైతుల విజయగాథను తెలుసుకునేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి కొంద్రు సురేంద్ర మోహన్ బుధవారం పర్యటించారు.కొరింతకుంట తండాకు చెందిన పట్టు పరిశ్రమ వనరుల కేంద్రం నిర్వహిస్తున్న శక్రు నాయక్ తో పాటు అధిక లాభాలు గడిస్తున్న యువ రైతులు రమేష్,రవీందర్,మల్లేష్,శంకర్ లాంటి రైతులతో ఆయన మాట్లాడారు.రైతులు రెండు ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తూ సంవత్సరానికి రూ.5 లక్షల నుంచి రూ 10 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారని తెలుసుకుని అమ్మకపు చీటీలను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.పట్టు పరిశ్రమ వనరుల రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శక్రు నాయక్ రైతుల విజయగాథలు, ఇక్కడ సాగు చేస్తున్న విధానాలు,మల్బరీ తోట,పట్టుపురుగుల పెంపక గదులను ప్రత్యక్షంగా చూపించి



వివరించారు.రైతుల కోరిక మేరకు ఉపయోగకరమైన ప్రచార రథాన్ని పంపించాలని సంయుక్త సంచాలకులు లత గారికి సూచించారు.రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్ర పరికరాలు,సౌర విద్యుత్ పలకలు,ప్రోత్సాహక నగదు,రాష్ట్ర వాటా రాయితీలు తదితర విషయాలపై నూతన అధికారుల నియామకం విషయంలో సంయుక్త సంచాలకులు లతకి ఆదేశాలు జారీ చేశారు.పట్టు స్వచ్ఛంద సేవకులకు గౌరవ వేతనం కల్పిస్తామని,మానవ వనరుల అభివృద్ధి సంస్థ నుండి రైతులకు మూడు రోజుల శిక్షణను శాస్త్రవేత్తలచే ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.పట్టు పురుగులను పరిశీలిస్తున్న గదుల నుండే



రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి గారు రాష్ట్ర వ్యవసాయ,పట్టు పరిశ్రమ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి తన చరవాణి ద్వారా విషయాలను తెలియజేస్తూ రైతులతో మాట్లాడించారు.మంత్రివర్యులు కూడా సంతోషం వ్యక్తపరుస్తూ రైతుల కోరికలు ఆమోదయోగ్యమైన విషయాలను త్వరితగతిన పరిష్కరించాలని కార్యదర్శికి సూచించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త సంచాలకులు లత,సహాయ సంచాలకులు మైపాల్, విభాగాధికారి సందీప్,సర్పంచ్ సరోజ రవీందర్,రమేష్, మల్లేష్, శంకర్ ,ప్రకాష్,దస్రు,హరీష్ కుమార్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత సేవలు






చంద్రధనలో విజయవంతమైన మెగా వైద్య శిబిరం విజయవంతం

**తలకొండపల్లి ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):**లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ ఆధ్వర్యంలో లయన్ కొత్త శంకరయ్య స్మారకార్థం చంద్రధన గ్రామంలో నిర్వహించిన మెగా వైద్య మరియు రక్తదాన శిబిరం విజయవంతంగా మంగళవారం జరిగింది.ఈ శిబిరాన్ని పీడీజీ లయన్ జూలూరి రమేష్ బాబు,రీజియన్ చైర్మన్ లయన్ ప్రశాంత్ రెడ్డి,హజోన్ చైర్మన్ లయన్ రాంరెడ్డి,చంద్రధన గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ,ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ ఆరోగ్య శిబిరంలో లయన్ డాక్టర్ వి.దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలోని వైద్య బృందం సేవలందించింది.డాక్టర్ లయన్ కృష్ణ,డాక్టర్ లయన్ మహేశ్వర్ రెడ్డి,డాక్టర్ లయన్ శ్రీనివాస్ తదితర వైద్యులు కాలానుగుణ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి,అవసరమైన చికిత్సలు మరియు వైద్య సలహాలు అందించారు.శిబిరంలో మధుమేహం,కంటి పరీక్షలు, రక్తపోటు పరీక్షలతో పాటు ముక్కు,చెవి,గొంతు పరీక్షలు నిర్వహించారు. ముక్కు,చెవి,గొంతు వైద్య నిపుణులు లయన్ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి సేవలందించగా,లయన్ డాక్టర్ వెంకటస్వామి కంటి పరీక్షలు నిర్వహించారు.లయన్ సంపత్ కుమార్,లయన్ శ్రీనివాస్ రెడ్డి మధుమేహ పరీక్షలు నిర్వహించారు.వైద్య శిబిరం అధ్యక్షులు లయన్ ఓంకారం,సహ అధ్యక్షులు లయన్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని 450 మందికి పైగా ప్రజలు వినియోగించుకున్నారు.అదే విధంగా లయన్ అంజి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 30 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి లయన్ గంప శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు లయన్ జూలూరి రమేష్,లయన్ సునంద అంజయ్య,ప్రాంత కార్యదర్శి లయన్ సతీష్,లయన్ కె.రామ్ రెడ్డి,లయన్ ఎం.రాంరెడ్డి,లయన్ బండేలా రామచంద్ర రెడ్డి,లయన్ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే వార్డు సభ్యులు అంకుష్,అజయ్,పార్వతమ్మ, వెంకటేష్, బాలరాజు, కిట్టు,మహేష్,భారతమ్మ,సత్తయ్య,శివకళ,అయ్యన్న,అలివేల,చెన్నయ్య,మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి,రాములు,మాజీ సర్పంచులు రాములు,గంజి శ్రీను,మంఖాల్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, మానవత్వం.. మహమ్మద్ ప్రవక్త మార్గం..

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన రషీద్ ఖాన్

పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ర్యాలీ..

**కొత్తూరు ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)** స్వేచ్ఛ ,సమానత్వం.. మహమ్మద్ ప్రవక్త చూపించిన మార్గాలని,ఆ మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు నడవాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రషీద్ ఖాన్ అన్నారు. కొత్తూరు మండలంలోని జెపి దర్గాలో మిల్ ఉన్ నబి సందర్భంగా రషీద్ ఖాన్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏ మతమైనా మంచితనాన్ని, మానవత్వాన్ని, ఐక్యతనే బోధిస్తుందని, అలాంటి బోధనల ద్వారా సమాజాన్ని శాంతి పదం వైపు నడిపించిన మహోన్నత వ్యక్తి మహమ్మద్ ప్రవక్త అని కొనియాడారు. ప్రస్తుత తరుణంలో కొందరు స్వార్థపరులు మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని,ఇలాంటి తరుణంలో మహనీయుల బోధనల ద్వారా పరస్పర ప్రేమతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు తదితరులు భారీగా పాల్గొన్నారు.





# సోనియా గాంధీ నగర్‌లో ఫేజ్-2 లో సీసీ కెమెరాల ప్రారంభం

ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఆగస్టు26,ప్రజాజ్యోతి:**ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని సోనియా గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేజ్–2 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు.కాలనీ ప్రజల భద్రత, రక్షణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాలనీలో నేరాల నియంత్రణ తో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా కాలనీ సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేర్‌బ్రిడ్జ్ గ్లోబల్ హెల్త్‌కేర్ పాత్‌వే ప్రోగ్రామ్ ప్రారంభం



హైదరాబాద్:అంతర్జాతీయ స్థాయిలో ఆరోగ్య రంగంలో పెరుగుతున్న నైపుణ్యం కలిగిన మానవ వనరుల అవసరాన్ని తీర్చే లక్ష్యంతో కేర్‌బ్రిడ్జ్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ తన గ్లోబల్ హెల్త్‌కేర్ పాత్‌వే ప్రోగ్రామ్‌ను అధికారికంగా ప్రారంభించింది. హైదరాబాద్‌లోని సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ యూనివర్సిటీలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.
అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, సింగపూర్, గల్ఫ్ దేశాల్లో ఫిజియోథెరపిస్టులు, నర్సులు, ఆక్యుపేషనల్ థెరపిస్టులు, ఆడియాలజిస్టులు, రేడియాలజీ, ల్యాబొరేటరీ టెక్నాలజిస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్ నిపుణులకు మంచి డిమాండ్ ఉందని కేర్‌బ్రిడ్జ్ తెలిపింది. భారత్‌లో యువ మానవ వనరులు, ఇంగ్లిష్ భాషా నైపుణ్యం పుష్కలంగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణ పొందిన ఆరోగ్య రంగ నిపుణుల అవసరం ఉందని సంస్థ పేర్కొంది. 2026 విద్యా సంవత్సరానికి పరిమిత సీట్లతో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. అడ్మిషన్లు మరియు వివరాల కోసం:
24/7 హెల్ప్‌లైన్: 040 4530 7444


# శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతిష్ఠా మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఆగస్ట్26,ప్రజాజ్యోతి:**మల్కాజిగిరి పరిధిలోని శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న మరకత లింగ సహిత దేవతా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఆలయ నిర్వాహకులు, వేద పండితులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ఘన స్వాగతం పలికారు.ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా భక్తుల కోసం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాల గురించి ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే కు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతనతో,భక్తిశ్రద్ధలతో దేవాలయ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.

# వివాహ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్

నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్



**బోయిన్ పల్లి, ఆగస్టు 26 ప్రజా జ్యోతి:** మల్లారెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన బోసాని జైష్ణ శ్రీ (చైతన్య)--శశాంక్ రాజ్ వివాహ వేడుకలకు మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండిపోవాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ శక్తివంతంగా మలచాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి రాగల్ల ఉపేందర్**

**సెప్టెంబర్ 9న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ మహాసభ**

**మండల కమిటీల మహాసభను జయప్రదం చేయాలి**

**గడువులోగా మండల గ్రామ కమిటీలను ఎన్నుకోవాలి**

**కమిటీల ఏర్పాటులో నాయకులు నిర్లక్ష్యం వీడాలి**

**చదువుకున్న యువతను భాగస్వామ్యం చేయాలి**



**యాచారం, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గ్రామ కమిటీల ఏర్పాటులో నాయకులు నిర్లక్ష్యం వీడి వెంటనే గ్రామాల్లో పర్యటించి కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని అనుబంధ సంఘాల కమిటీలను కూడా ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ చెప్పారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మూలి మహేష్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 9న వరంగల్లో జరిగే ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ మండల కమిటీల జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఉపేందర్ మాదిగ చెప్పారు. సెప్టెంబర్ ఐదు లోపు గ్రామ మండల కమిటీలను ఏర్పాటు చేసి 9న వరంగల్ జాతీయ మహాసభకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. పేదరిక నిర్మూలన, అణగారిన వర్గాల ఆర్థిక ఎదుగుదల కోసం మత దురహంకారం, కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడాలన్నారు. గ్రామస్థాయి నుంచే ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ శక్తివంతంగా మలచాలని కోరారు. సమావేశంలో పిహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కాళ్ళ జంగయ్య, ఎమ్మెస్పి మాజీ జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గల్లీలో గళం.. ఢిల్లీలో ప్రతిధ్వని

**దళితుల సమస్యలు విన్న ఏఐసీసీ అబ్జర్వర్ పీవీ మోహన్**

**రాఖీ కట్టి.. తమ సమస్యలు పరిష్కరించాలని వేడుకున్న మహిళలు**

**మీ గళాన్ని ఢిల్లీ దాకా తీసుకెళ్తా.. పీవీ మోహన్ భరోసా**

**డీసీసీ పీఠం భీమ్‌భరత్‌కే ఇవ్వాలి. దళితుల ఏకగళం**





**మొయినాబాద్: ఆగస్టు 26 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ ప్రజల గడప వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకునే లక్ష్యంతో కాంగ్రెస్ నాయకులు బుధవారం కనకమామిడి దళితవాడను సందర్శించారు. కర్ణాటక ఎమ్మెల్సీ, ఏఐసీసీ సెక్రటరీ అబ్జర్వర్ పీవీ మోహన్, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. రాఘమయి, పీసీసీ సెక్రటరీ శ్రీనివాస్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామెన భీమ్‌భరత్ తో దళిత కుటుంబాలను కలిసి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. రాఖీ పండుగను పురస్కరించుకుని దళిత మహిళలు పీవీ మోహన్ కు ఆప్యాయంగా రాఖీలు కట్టి.. తమ సమస్యలను కూడా సోదరుడి బాధ్యతగా పరిష్కరించాలని కోరడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళల ఆప్యాయతకు నేతలు ఆనందం వ్యక్తం చేసి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పీవీ మోహన్ మాట్లాడుతూ.. అమ్మా...మీ సమస్యలు చెప్పండి.. మీ గళాన్ని ఢిల్లీ వరకు తీసుకెళ్తా. పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు . కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో మాత్రమే కాదని, గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రజలతో కలిసి నడిచే పార్టీ అని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్ష పదవిని పామెన భీమ్‌భరత్‌కే ఇవ్వాలని దళితవాడ ప్రజలు ఏకగళంతో కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమకు సాగు భూములు అందించిందని,ఎంతగానో మేలు చేసిందని గుర్తుచేసిన వారు.. ప్రస్తుతం తమ వాడలో నెలకొన్న సమస్యలను కూడా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.
సత్తుపల్లి ఎమ్మెల్యే డా. రాఘమయి మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళితవాడకు వచ్చిన నేతలకు కట్టిన రాఖీ.. ఒక పండుగ ఆచారం మాత్రమే కాదు,తమ సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకంతో ప్రజలు అందించిన ఆప్యాయతకు ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్,మండలాధ్యక్షుడు బోలిగిద్ద సత్యనారాయణ,మాజీ అధ్యక్షుడు మాణయ్య,మండల ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి, గ్రామ ఇందిరమ్మ కమిటీ మెంబర్ రాములు, ఏఎంసీ డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి, రఘురామ్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు, గ్రామస్తులు హరిందర్, రాజు, గణేష్ తదితరులున్నారు,

# మిలాద్ నబీ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్





**శేరిలింగంపల్లి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** మిలాద్ నబీ సందర్భంగా నిర్వహించనున్న ఊరేగింపును దృష్టిలో ఉంచుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, జగద్గిరిగుట్ట, సూరారం పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని ఊరేగింపు మార్గాన్ని పరిశీలించారు. ఊరేగింపు సాగే మార్గంలోని రహదారులు,ట్రాఫిక్ పరిస్థితులు, భద్రతాపరమైన అంశాలను పరిశీలించి, బందోబస్తు ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ, పోలీసు అధికారులతో సమావేశమై మిలాద్ నబీ సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమీక్షించారు. ఊరేగింపు ప్రశాంతంగా,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.తదుపరి కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని సీసీఎస్, ఎస్ఓటీ కార్యాలయాలను సీపీ సందర్శించి,ఆయా విభాగాల పనితీరు, భద్రతా అంశాలు మరియు పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన అంశాలపై అధికారులతో సమీక్షించారు.అనంతరం గాజులరామారం ప్రాంతంలో సైబరాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు పనులను సీపీ పరిశీలించారు.పెట్రోల్ బంకు ఏర్పాటుకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితి, మౌలిక వసతులు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో సైబరాబాద్ పోలీస్ కార్ హెడ్‌క్వార్టర్స్ కోసం నూతనం గా ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని సీపీ పరిశీలించారు.అక్కడి పరిస్థితులను, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులతో చర్చించారు.ఈ పర్యటనలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి, కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఎస్ ఓ టీ డీసీపీ శోభన్ కుమార్, సీ ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, కుత్బుల్లాపూర్ అదనపు డీసీపీ పురుషోత్తం, ఏసీపీ పబాల గంగిరెడ్డి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# 18 ఏళ్ల యువతి అదృశ్యం -- ఉప్పల్ పోలీసుల దర్యాప్తు

**ఉప్పల్,ఆగస్టు26,ప్రజాజ్యోతి:** ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం, ఆమెకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడి పేరు మేకల సతీష్ కుమార్ కాగా, కుమార్తె మేకల సంజన, తండ్రి దివంగత మేకల సిద్దయ్య, వయస్సు 18 సంవత్సరాలు, వృత్తి విద్యార్థిని. 28-06-2026న ఉదయం సుమారు 09:00 గంటలకు ఫిర్యాదుదారు పనికి వెళ్లే సమయంలో తన కుమార్తె మేకల సంజనను పక్క వీధిలో నివసించే తన తోడికోడలు మమత (చిట్టి) ఇంటి వద్ద ఉంచి వెళ్లారు. అనంతరం ఉదయం సుమారు 11:30 గంటలకు సంజన తన తోడికోడలితో తాను పై అంతస్తుకు వెళ్లి మాట్లాడి వస్తానని చెప్పి వెళ్లింది. కొంత సమయం గడిచినా సంజన తిరిగి రాకపోవడంతో, ఆమె తోడికోడలు పై అంతస్తుకు వెళ్లి చూడగా సంజన అక్కడ కనిపించలేదు. వెంటనే ఆమె ఫిర్యాదుదారుకు ఫోన్ చేసి సంజన కనిపించడం లేదని తెలిపింది. దీంతో ఫిర్యాదు దారు తన కుమార్తె మొబైల్ ఫోన్ నంబర్ 90104020433 కు ఫోన్ చేయగా, ఫోన్ రింగ్ అయినప్పటికీ సంజన కాల్‌ను స్వీకరించలేదు. అనంతరం తోడికోడలు ఫిర్యాదుదారు ఇంటికి వెళ్లి పరిశీలించగా, సంజన మొబైల్ ఫోన్ ఇంట్లోనే లభించింది. అయితే ఆమె విద్యా సర్టిఫికెట్లు కనిపించలేదు అదేవిధంగా, సుమారు ఒకటిన్నర నెలల క్రితం సంజనకు మల్లేష్ అనే వ్యక్తితో నిశ్చితార్థం జరిగినట్లు ఫిర్యాదుదారు తెలిపారు. అనంతరం స్నేహితులు, బంధువుల ఇళ్లతో పాటు అన్ని అనుమానిత ప్రదేశాల్లో గాలించినప్పటికీ సంజన ఆచూకీ లభించలేదు. ఈ నేపథ్యంలో సూర్యవంశి సుక్షాంత్, తండ్రి: తుక్కారం, వయస్సు 19 సంవత్సరాలు, కులం: మాదిగ, వృత్తి: క్యాటరింగ్, నివాసం ఇంటి నంబరు.3-3-5/501, భారత్ నగర్ కాలనీ, రామంతాపూర్, మొబైల్ నంబర్లు: 8374009395, 7032288976 అనే వ్యక్తిపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదుదారు తెలిపారు. ఈ మేరకు సంజన ఆచూకీ కోసం అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు.



# ఇందిరమ్మ ఇల్లుతో నెరవేరిన సొంతింటి కల,

**యాద్గర్‌పల్లిలో ఘనంగా గృహప్రవేశ వేడుకలు.**



**కీసర,ఆగస్టు 26,ప్రజాజ్యోతి** :కీసర డివిజన్ పరిధిలోని యాద్గర్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కీసర డివిజన్-1 అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న బోయిని సరళ, దర్శన్ కుటుంబాల కల ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సాకారం కావడం పట్ల స్వప్న విజయ్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. తమ కుటుంబాలకు ఇల్లు సమకూరడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.బోయిని సరళ,దర్శన్ కుటుంబాలను పలువురు అభినందించి,నూతన గృహాల్లో వారు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# బాలకృష్ణకాలనీలో ఘనంగా మిలాద్-ఉన్-నబి వేడుకలు



**ఉప్పల్,ఆగస్టు26 ప్రజాజ్యోతి** ఇస్లాం మత ప్రవక్త హజరత్ మహమ్మద్ జన్మదిన పురస్కరించు కొని ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే ఈ పండుగ మిలాద్ నబీ పర్వదిన సందర్భంగా కెసిఆర్ నగర్ సబేరా కాలనీలో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సాదిక్,మహమ్మద్ అశ్వక్, మజార్, ఫారోక్, జాంగిర్ ఖాన్, సత్తార్, లియాక్, అక్బర్, నూర్, గౌస్, మునీర్ సుభాని ఆస్కర్, అయసన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహాధర్నా.. ఉద్యోగులారా కదలిరండి!

**అడుక్కుంటే హక్కులు అసాధ్యం - పోరాటాలతోనే అవి సాధ్యం!**

**ఉద్యోగుల జెఏసి రంగారెడ్డి జిల్లా చైర్మన్ ఊటు యశ్వంత్**



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 26 ప్రజా జ్యోతి:** ఉద్యోగుల హక్కుల సాధన కోసం నగరంలోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న, మహాధర్నా విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్ అన్నారు. అడుక్కుంటే హక్కులు అసాధ్యం - పోరాటాలతోనే అవి సాధ్యం! అనే నినాదంతో, నేడు గురువారం నగరంలోని ఇందిరాపార్కు వద్ద నిర్వహిస్తున్న మహాధర్నకు, రంగారెడ్డి జిల్లా ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు అందరూ తప్పక పాల్గొని, ఈ యొక్క ధర్నాను జయప్రదం చేయాలని, రంగారెడ్డి జిల్లా జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. తమ యొక్క హక్కులను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు.

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న గట్టుప్పలపల్లి సర్పంచ్



**తలకొండపల్లి ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పైన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించడంలో గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజల మేలు కోసం ఎల్లప్పుడూ అభివృద్ధిలో తోడు ఉంటానని,ఉన్న ఊరు కన్న తల్లితో సమానమని,ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేస్తానని,గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్,వార్డు సభ్యులు దుబ్బ మల్లేష్,శెట్టి రాజశేఖర్,ఎంగి వెంకటమ్మ,రాజు పాల్గొన్నారు. తొండలపల్లి శ్రీధర్ రెడ్డి,పెంట మల్ల మహేష్,చొప్పరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబి సందర్భంగా ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు



**అల్వాల్ ఆగస్టు 26 ప్రజా జ్యోతి** రాజీవ్ గాంధీనగర్‌లోని ఇంద్రానగర్‌లో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సోదరభావం, ఐక్యత, శాంతి సౌహార్ద్రాలు మరింతగా పెంపొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, సయ్యద్ మొహ్సిన్, రజాక్, తయ్యుబ్ తదితరులు పాల్గొని ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో కొనసాగింది.

## మాదాపూర్ ఖానామెట్ లో భూమి వివాదం ఉద్రిక్తత



**శేరిలింగంపల్లి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** శేరి లింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో భూవివాదం మళ్ళీ ఉద్రిక్తతకు దారితీసింది. ఖానామెట్ సర్వే నంబర్ 11/37లోని భూమి తమదేనంటూ మైఖేల్‌రెడ్డి వర్గం బుధవారం ఉదయం రేకుల చుట్టూ ఇనుప షీట్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించింది. సర్వే పూర్తయ్యాకే ఈ పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. అయితే ఈ భూమిపై తమకే హక్కులు ఉన్నాయంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్‌రావు వర్గానికి చెందినవారు అక్కడికి చేరుకుని ఆ పనులను అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకొని వాతావరణం వేడెక్కింది. సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. భూమికి సంబంధించిన పత్రాలు, ఆధారాలను పరిశీలిస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత పెంచామని మాదాపూర్ పోలీసులు వెల్లడించారు.

## మచ్చబొల్లారం నల్ల పోచమ్మ ఆలయ పరిసరాల్లో రోడ్డు ప్యాచ్‌వర్క్‌లు



**అల్వాల్, ఆగస్టు 26 ప్రజా జ్యోతి** మచ్చబొల్లారం నల్ల పోచమ్మ ఆలయం సమీపంలోని హనుమాన్ టెక్డీ ప్రాంతంలోని పలు లేన్లలో రోడ్లపై ఏర్పడిన గుంతలు, దెబ్బతిన్న ప్రాంతాలకు ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టారు. స్థానికుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా రహదారులను మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు పరిస్థితులను పరిశీలించి, అవసరమైన చోట్ల మరమ్మతు పనులు చేపట్టారు. కార్యక్రమంలో జీతూ ముదిరాజ్, శ్రీనివాస్, మధు రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు గొట్టిముక్కుల జ్యోతి శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ యాదవ్, దశరత్, అంజన్న తదితరులు పాల్గొన్నారు. స్థానికుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని రోడ్డు మరమ్మతు పనులను కొనసాగించాలని వారు కోరారు.

## మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఘనంగా ర్యాలీ



**బోయిన్ పల్లి, ఆగస్టు 26. (ప్రజా జ్యోతి):** మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు, చిన్నారులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ ర్యాలీలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న ముస్లిం సోదరులు శాంతి, సోదరభావం, ఐక్యతను చాటుతూ ర్యాలీని నిర్వహించారు.

## వెల్జాల్ లో ఘనంగా మీలాదున్ నబి వేడుకలు



**తలకొండపల్లి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో మీలాదున్ నబి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. గ్రామంలోని జామియా మసీదు కమిటీ అధ్యక్షులు ఎం.డి.సయీద్ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జయంతి వేడుకలను నిర్వహించారు. గ్రామంలో ముస్లిం యువకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మహబూబ్ సుభాని దర్గాలో పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మసీదు కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదు ఇమామ్ మహమ్మద్ ఇంతియాజ్ ఖాద్రి మాట్లాడుతూ..మహమ్మద్ ప్రవక్త గౌరవాన్ని, ఆయన బోధనలను వివరించారు. ప్రవక్త పేరును ఉచ్చరించినప్పుడు సల్లల్లాహు అలైహి వసల్లం అని పలకాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అజీజ్, ఆరిఫ్, రషీద్, సుభాన్, నయీమ్, ఖాజా మైనొద్దీన్, గౌస్, ఖదీర్, యూసుఫ్, రఫీక్, జాఫర్, రహీం, సైదులు, అఖిల్, అక్బర్, అలీమ్, జానీ, నఫీర్, చోటు, అబ్దుల్ ఖయ్యూం, ఆసిఫ్, ఇమ్రాన్, సోహైల్, ఆఫ్తాబ్ తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండిలో అంగరంగ వైభవంగా తీజ్ పండుగ వేడుకలు



**తలకొండపల్లి,కడ్తాల్ ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో తీజ్ పండుగ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. బంజారా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, ఆటపాటలతో సందడి చేశారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన తీజ్ పండుగను మైసిగండి గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తీజ్ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వేడుకను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. గ్రామమంతా పండుగ శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్, ఆర్ పి జ్యోతి గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యుడు పత్యా నాయక్ మాట్లాడుతూ తీజ్ పండుగ గిరిజన ఆడబిడ్డలకు ఎంతో ప్రత్యేకమైనదని, ఈ పండుగ ద్వారా బంజారా సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందుతాయని అన్నారు. మైసిగండి గ్రామ ప్రజలందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తీజ్ పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, మహిళలకు వాయినాలు ఇచ్చి ఘనంగా సత్కరించారు.

## ఘనంగా కాంగ్రెస్ యువజన అధ్యక్షునికి సన్మానం

పిఎసిఎస్ చైర్మన్ ఎనం శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షునికి సన్మానశీ



కేశంపేట మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన పిప్పళ్ళ శ్రీనాథ్ ను మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ యానం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పిప్పళ్ళ శ్రీనాథ్ కు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు అనంతరం శ్రీనాథ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు అదే విధంగా పిఎసిఎస్ చైర్మన్ ఎనం శ్రీధర్ రెడ్డి కి మరియు సీనియర్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు అందరికీ రుణపడి ఉంటానని తన సహశక్తుల పార్టీకి న్యాయం చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి నాయకులు 9 రేకుల సర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డి అల్వాల సర్పంచ్ సురేష్ రెడ్డి సర్పంచ్ నాగేష్ మంగళ గూడ సర్పంచ్ నరేందర్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ల కార్యకర్తలు పాల్గొన్నారు

## మచ్చబొల్లారంలో ఘనంగా జష్న్-ఎ-మిలాద్-ఉన్-నబీ వేడుకలు



**అల్వాల్ ఆగస్టు 26 ప్రజా జ్యోతి** జష్న్-ఎ-మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా మచ్చబొల్లారం డివిజన్‌లో మహమ్మద్ జావిద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే జష్న్-ఎ-మిలాద్-ఉన్-నబీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి, సోదరభావం, మానవతా విలువలు సమాజానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలందరూ పరస్పర సౌభ్రాతృత్వం, ఐక్యతతో జీవిస్తూ శాంతి, సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, శోభన్ బాబు, భాస్కర్ రెడ్డి, అతిక్ పాషా, మహేష్, సురేష్, జనార్ధన్, సాజిద్, వెంకటేష్, గణేష్ తదితరులతో పాటు ముస్లిం సోదరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరంగా మారిన సీఎంఆర్ఎఫ్

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి,ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరంగా మారిందని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పార్టీలకతీతంగా అర్హులైన ప్రజలందరికీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ..పేద ప్రజల ఆరోగ్యమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అనారోగ్యంతో బాధపడుతున్న ఏ ఒక్కరూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రజల కష్టాల్లో అండగా ఉండటమే తమ బాధ్యతని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి డి.రఘు రాములు, మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య, సురేందర్ రెడ్డి, నాయకులు అవంచ నర్సింహారెడ్డి, రేణు రెడ్డి, శివకుమార్, శ్రీశైలం మరియు వివిధ గ్రామాల, మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ రోడ్లను తక్షణమే పూర్తి చేయాలి

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి,ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** కల్వకుర్తి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రోడ్ల పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆర్అండ్బి డీఈ సరిత, ఏఈ సాయికిరణ్ లను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం ఆదేశించారు. హైదరాబాదులోని తన నివాసంలో ఆర్అండ్బి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో కొన్ని అభివృద్ధి పనులను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే చేపట్టిన రోడ్ల పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు తెలిపారు. ఎక్కడా నాణ్యత లోపం లేకుండా, త్వరితగతిన రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.

## నీట్ ప్రవేశ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు!

శ్రీచక్ర కాలేజీలో టీసీఎస్ ఐఓఎన్ డిజిటల్ పరీక్షా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపి రాజు



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 26 ప్రజా జ్యోతి:** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించనున్న నీట్ పరీక్షా కేంద్రంలో భద్రతా ఏర్పాట్లను ఏసీపీ కేపీవీ రాజు బుధవారం పరిశీలించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ, శేరిగూడలోని శ్రీచక్ర కాలేజీలో టీసీఎస్ ఐఓఎన్ డిజిటల్ పరీక్షా కేంద్రంలో, ఈ నెల 30న నిర్వహించనున్న నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నేపథ్యంలో ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసీపీ కేపీవీ రాజు, సీఐ మద్ది మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి సిబ్బందితో కలిసి శ్రీచక్ర కాలేజీలోని టీసీఎస్ ఐఓఎన్ డిజిటల్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలోని సీసీటీవీ కెమెరాల పనితీరు, పార్కింగ్ ఏర్పాట్లు, కేంద్రంలోకి వచ్చిపోయే మార్గాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అభ్యర్థులతో పాటు వారితో వచ్చే తల్లిదండ్రులకు కూడా పరీక్ష పూర్తయ్యే వరకు అవసరమైన సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నీట్ పీజీ ప్రవేశ పరీక్షను సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఇబ్రహీంపట్నం పోలీసులు అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ ఎన్ఎస్ హార్టికర్ వర్ధంతి.. నివాళులు

టిపిసిఎస్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన వితరణ



**యాచారం, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** డాక్టర్ ఎన్.ఎస్. హార్డికర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి లిక్కి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులంతా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన జ్ఞాపకార్థం 300 మంది నిరుపేదలకు వికలాంగులకు బస్సు డ్రైవర్లకు కండక్టర్లకు ఆకలిగా ఉన్న వారికి టిఫిన్లు భోజనాలు పంచిపెట్టారు. తుర్కయంజాల, సికింద్రాబాద్, క్లాక్ టవర్, చిలకలగూడ చౌరస్తాలో పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షురాలు పడాల సంగీత, కొత్త కురుమ శివకుమార్, మంగమ్మ,రవి ప్రసాద్, విజయ్ రాయల్, పద్మ, రీటా మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ శ్రేణులు మహిళలు పురుషులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 30 ఏళ్లుగా మా కుటుంబం కాంగ్రెస్ జెండా మోశాం.. గుర్తింపు మాత్రం శూన్యం!

**కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న సీనియర్ కార్యకర్తలపై నిర్లక్ష్యమా పుట్ట గోపాల్ ఆవేదన**

**పాత కార్యకర్తలను పక్కనపెట్టి.. కొత్తవారికే పెద్దపీట?**

**కాంగ్రెస్ కోసం జీవితాలు అర్పించాం.. ఇకనైనా గుర్తిస్తారా?**

**తండ్రి నాటిన జెండా నేటికీ మోస్తున్నాం.. గుర్తింపు కోసం ఎదురుచూస్తున్నాం**

**కాంగ్రెస్‌లో సీనియర్లకు గుర్తింపు ఎక్కడ**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** ఆగస్టు 26 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో తరతరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని జెండా మోస్తూ,పార్టీ బలోపేతానికి శ్రమిస్తున్న సీనియర్ కార్యకర్తలకు సరైన గుర్తింపు,గౌరవం దక్కడం లేదని కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పుట్ట గోపాల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్నామని,తమ కుటుంబం తరతరాలుగా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిందని ఆయన తెలిపారు.తన తాత పుట్ట బాలయ్య సుమారు 20 సంవత్సరాల పాటు సర్పంచిగా కొనసాగుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేశారని,కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ప్రజా సేవ చేశారని గుర్తుచేశారు.తమ ముత్తాతలు,తాతలు,తండ్రులు,తాము సైతం కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్నప్పటికీ,నేడు పార్టీ పరంగా తమకు తగిన గుర్తింపు లేకపోవడం బాధాకరంగా ఉందని పుట్ట గోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు.ఏళ్ల తరబడి పార్టీ కోసం కష్టపడిన సీనియర్ కార్యకర్తలను పక్కన పెట్టి,నిన్న మొన్న పార్టీలోకి వచ్చిన వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం ఎంతవరకు న్యాయం అని ఆయన ప్రశ్నించారు.వలస పార్టీల నుంచి ఇటీవల కాంగ్రెస్‌లోకి వచ్చిన వారికి ప్రత్యేక ప్రాధాన్యత,గుర్తింపు కల్పిస్తూ,దశాబ్దాలుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న సీనియర్ నాయకులు,కార్యకర్తలను విస్మరించడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల్లో నిరాశ పెరుగుతోందని అన్నారు.పార్టీ కోసం కష్టపడిన పాత కార్యకర్తలకు పదవులు,బాధ్యతలు,గౌరవం కల్పించి వారి సేవలను గుర్తించాలని పుట్ట గోపాల్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ కోసం మా కుటుంబం చేసిన త్యాగాలను గుర్తించి,సీనియర్ కార్యకర్తలకు న్యాయం చేయాలి.లేకపోతే క్షేత్రస్థాయిలో పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉంది అని ఆయన పేర్కొన్నారు.దశాబ్దాలుగా జెండా మోసిన వారికి గౌరవం దక్కాలి కొత్తగా వచ్చిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఎందుకు అనే ప్రశ్న ఇప్పుడు కొత్తపల్లి కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.



# దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోస్తున్నా గుర్తింపు ఏదీ?సీనియర్ కార్యకర్తల ఆవేదన..

కొత్తగా వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారంటూ అసంతృప్తి చెందుతున్న సర్క నర్సింలు

కొత్తపల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ కోసం తరతరాలుగా పనిచేస్తూ,గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేసిన తమ కుటుంబాన్ని పార్టీ నాయకత్వం గుర్తించకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందని సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త సుర్క నర్సింలు పేర్కొన్నారు.మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పాలన కాలం నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని తమ తాత ముత్తాతల నుంచి నేటి వరకు పార్టీ జెండాను మోస్తూ వస్తున్నామని తెలిపారు.గ్రామ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి,గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేశామని పేర్కొన్నారు.తమ అన్న సుర్క రాములు,సుర్క యాదమ్మ సుమారు 10 సంవత్సరాల పాటు గ్రామ సర్పంచులుగా పనిచేసి,గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.వారి హయాంలో గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా పలు అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించామని గుర్తుచేశారు.అయితే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో తమలాంటి సీనియర్ కార్యకర్తలకు కనీస సమాచారం,గుర్తింపు లేకపోవడం బాధాకరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మండల స్థాయిలో,గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ సమావేశాలు,కార్యక్రమాలకు తమకు సమాచారం ఇవ్వకపోవడం,తమను పక్కన పెట్టడం అవమానకరంగా ఉందన్నారు.ఏళ్ల తరబడి పార్టీ కోసం జెండా మోసిన మమ్మల్ని ఎన్నికల సమయంలో ఓట్ల కోసం మాత్రమే ఉపయోగించుకుని,మిగతా సమయంలో గుర్తించకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఇటీవల పార్టీలోకి వచ్చిన వలస నాయకులు,కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ,దశాబ్దాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్లను విస్మరించడం వల్ల తమలో తీవ్ర అసంతృప్తి నెలకొందని తెలిపారు.పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి తగిన గౌరవం,బాధ్యతలు కల్పించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో నిజంగా పనిచేసే సీనియర్ కార్యకర్తలను పక్కన పెట్టకుండా,వారి సేవలను గుర్తించి సముచిత గౌరవం ఇవ్వాలని వారు పార్టీ అధిష్ఠానాన్ని కోరారు.లేదంటే సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తల్లో మరింత నిరాశ పెరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.



# ప్రమాద మృతుల కుటుంబాలను కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** ఆగస్టు 26 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం చౌడాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామం,కన్మన్‌కల్వ గ్రామపంచాయతీ పరిధిలోని కర్శల మాడుగుతండాలో వేర్వేరు ప్రమాదాల్లో అకాల మరణంలో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి,వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని నాయకులు తెలిపారు.మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి శేఖర్,చౌడాపూర్ మండల పీఏసీఎస్ ఉమ్మడి కుల్కచర్ల మండల వైస్ చైర్మన్ వెలపాటి అశోక్ కుమార్,కొత్తపల్లి సర్పంచ్ రజిత నర్సింగ్ నర్సింలు,కన్మన్‌కల్వ సర్పంచ్ కృష్ణవేణి రాజు,చౌడాపూర్ సర్పంచ్ పరిగి నవీన్ కుమార్,మరికల్ సర్పంచ్ ఇందిరా సత్యకుమార్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాములు,బీసీ సెల్ మండల అధ్యక్షులు మన్యం,శశిధర్ రెడ్డి,శ్రీను,చెన్నయ్య పీఏసీఎస్ డైరెక్టర్,గోపాల్





చౌడాపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,అంబిబాయ్ రాము కన్మన్‌కల్వ మాజీ ఎంపీటీసీ శివకుమార్ కన్మన్‌కల్వ ఉపసర్పంచ్ తదితరులు మృతుల కుటుంబాలను పరామర్శించారు.అలాగే సోషల్ మీడియా కర్నె నరేందర్,మల్లేష్,సుదర్శన్,ఆంజనేయులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.అకాల మరణాలతో విషాదంలో ఉన్న కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# నిరుపేదలకు వరం ఇందిరమ్మ ఇల్లు

యాలాల్ ఆగస్టు 26 ప్రజజ్యోతి నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు వరం లాంటివని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసిం అన్నారు. బుధవారం మండలంలోని దేవనూరు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు సువర్ణ శంకర్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసిం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్ల శ్రీనివాస్ చారి బోయినీ పరమేశ్వర శ్రీనివాస్ నగేష్ అంజయ్య ప్రకాష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్-ఉన్-నబి వేడుకలు

**పుట్టపహాడ్ గ్రామంలో ఘనంగా ర్యాలీ**



**పరిగి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** మహ్మద్ ప్రవక్త (స.అ.స) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మిలాద్-ఉన్-నబీ సందర్భంగా పుట్టపహాడ్ గ్రామంలో గురువారం మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ సాగగా, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రవక్త మహ్మద్(స.అ.స) బోధనలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపహాడ్ గ్రామ సర్పంచ్ బోయిని అంజిలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజంగారి నర్సింహారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు మతసామరస్యానికి ప్రతీకలని ప్రజలంతా కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జక్లపల్లి కృష్ణయ్య, హరినాథ్ రెడ్డి, చిల్ల రవి, చిల్ల రాఘవేందర్, కర్రె నాగరాజు, మైనార్టీ కమిటీ అధ్యక్షులు ఎండి ఖాసిం, ఉపాధ్యక్షులు ఎండి ముర్తుజా, కోశాధికారి ఎండి సర్వర్, సలహాదారుడు ఎండి మన్సూర్, మజీద్ పెద్ద మోల్ల మహిమూద్, ఎండి జహంగీర్, దస్తగిరి, ముజ్జు, చాంద్ పాషా, ఎండి కాజా పాషా, ముజ్జు, ముస్తఫా, మూవీస్, బషీర్, మైనార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవాంద్గి గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న

**ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**









**బషీరాబాద్ ఆగస్టు 26 ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవాంద్గి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి, శివనంది, మైసమ్మ విగ్రహాలతో పాటు ధ్వజస్తంభం, నవగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా డప్పు వాయిదాలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యేను గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ శాలువా పూలమాలతో సన్మానించారు, ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మూడు రోజుల పాటు హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధల వాతావరణం నెలకొంది. భక్తుల కోసం మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, నర్సింలు,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# నవాంద్గిలో ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ధ్వజస్తంభం





**బషీరాబాద్ ఆగస్టు 26 ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవాంద్గి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన, పెద్ద క్రేన్ ద్వారా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు జయరాంచారి అయ్య వారిఆధ్వర్యంలో హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గాండ్ల వీరయ్య ఆధ్వర్యంలో భక్తులకు మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# డీసీసీ పీఠానికి భీమ్‌భరత్ వైపు కార్యకర్తల మొగ్గు.. పెరుగుతున్న డిమాండ్!

**డీసీసీ ఎంపికపై క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ షురూ**

**నేతలు, కార్యకర్తలతో పీవీ మోహన్ ప్రత్యక్షంగా చర్చలు**

**మొయినాబాద్ భేటీతో డీసీసీ పీఠంపై త్కంఠ**





**మొయినాబాద్ :ఆగస్టు 26(ప్రజా జ్యోతి )** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కొత్త అధ్యక్షుడి ఎంపికపై కాంగ్రెస్‌లో జోరుగా కసరత్తు సాగుతోంది. ఏఐసీసీ సూచనల మేరకు సంఘటన్ సృజన్ అభియాన్లో భాగంగా బుధవారం మొయినాబాద్‌లో నిర్వహించిన చేవెళ్ల నియోజకవర్గ స్థాయి సమావేశంలో నాయకులు, కార్యకర్తల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ నేతృత్వంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్, కర్ణాటక ఎమ్మెల్సీ పీవీ మోహన్ నాయకులు, కార్యకర్తలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. డీసీసీ అధ్యక్షుడిగా పార్టీ కోసం కష్టపడే వ్యక్తి, కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకుడు, అందరినీ కలుపుకుని పోయే వ్యక్తి కావాలని పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ క్రమంలో డీసీసీ పగ్గాలు భీమ్ భరత్‌కు అప్పగించాలనే మాటలు సమావేశంలో బలంగా వినిపించినట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.

పార్టీని బూత్ స్థాయి నుంచి గట్టిగా నిలబెట్టడమే సంఘటన్ సృజన్ అభియాన్ లక్ష్యమని పీవీ మోహన్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తల మాటకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.మొయినాబాద్ వేదికగా జరిగిన ఈ సమావేశంతో డీసీసీ పీఠం ఎవరికి దక్కుతుందన్న దానిపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆసక్తి మరింత పెరిగింది. డీసీసీ అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న ఆశావహులు సైతం సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు,

# కొండాపై వేటు సాధ్యమేనా



**హైదరాబాద్, వరంగల్ :** తెలంగాణ కాంగ్రెస్ రాజకీయంలో దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె కుటుంబం వర్సెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గం మధ్య సాగుతున్న అంతర్గత సమరం ఒక్కసారిగా తారాస్థాయికి చేరింది. కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మితా పటేల్ నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆయన కుటుంబ సభ్యులపై తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు చేయడం, రాబోయే ఎన్నికల్లో పరకాల సీటుపై సీఎం చేసిన వ్యాఖ్యలను సవాలు చేస్తూ విమర్శలు గుప్పించడంతో మంత్రి కొండా సురేఖకు టీపీసీసీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఈ పరిణామంతో కాంగ్రెస్ అధిష్టానం ఇక ఎంతమాత్రం సహించే ప్రసక్తే లేదనే స్పష్టమైన సంకేతాలను పంపింది. ఆమె తనకేం సంబంధం లేదని సమాచారం పంపినా పరిగణనలోకి తీసుకోవడం లేదు. కొండా కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా పేరొందిన మాజీ ఓఎస్డీ ఎన్. సుమంత్ చుట్టూ చట్టపరమైన ఉచ్చు వేగంగా బిగుస్తుండటం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. గతంలో డెక్కన్ సిమెంట్స్ ప్రతినిధులను బెదిరించిన వ్యవహారంలో ఓఎస్డీ పదవి నుంచి తొలగించబడిన సుమంత్‌పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఃఔ సెక్షన్ 109 కింద హత్యాయత్నం కేసు నమోదు కావడం ఇప్పుడు సంచలనంగా మారింది. సుస్మితా పటేల్ వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజే పాత ఘటనపై పోలీసులు ఇంత వేగంగా స్పందించి కేసు నమోదు చేయడం వెనుక, కొండా నెట్‌వర్క్‌ను చట్టపరంగా ఇరకాటంలో పడేసే పక్కా వ్యూహం ఉందనే ప్రచారం బలపడుతోంది. మరోవైపు ఉమ్మడి వరంగల్ , ఇతర జిల్లాలకు చెందిన సుమారు 19 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తప్పించాలని బహిరంగంగా డిమాండ్ చేయడం కాంగ్రెస్‌లో మారుతున్న సమీకరణాలకు అద్దం పడుతోంది. డిసిప్లినరీ కమిటీ ద్వారా నోటీసు ఇచ్చి వివరణ కోరడం, అదే సమయంలో పోలీసు యంత్రాంగం ద్వారా అవినీతి, అక్రమ సెటిల్‌మెంట్ల ఆరోపణలపై లీగల్ విచారణ వేగవంతం చేయడం ద్వారా కాంగ్రెస్ అగ్రనాయకత్వం డబుల్ స్ట్రోక్ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఈ వరుస పరిణామాలు కేవలం వ్యక్తగత విభేదాలకే పరిమితం కాకుండా కాంగ్రెస్ పార్టీ అంతర్గత ఆధిపత్య పోరును ప్రతిబింబిస్తున్నాయి. గతంలో సినీ ప్రముఖుల విడాకులపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, ఇతర మంత్రి సహచరులతో ఏర్పడిన వైరుధ్యాలు, ఇప్పుడు ఏకంగా ముఖ్యమంత్రిపైనే కూతురితో ఘాటు వ్యాఖ్యలు చేయించడం వంటి వరుస తప్పులు కొండా సురేఖ పొలిటికల్ గ్రాఫ్‌ను దెబ్బతీశాయి. దీంతో ఆమె బిసి వర్గానికి చెందిన నాయకురాలనే వెసులుబాటును కూడా అధిష్టానం ఈసారి పరిగణనలోకి తీసుకునే పరిస్థితి లేదని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.వరంగల్ రాజకీయాల్లో కొండా దంపతులకు స్వయంకృత ప్రతిపత్తి ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి అధిష్టానం పూర్తి అండదండలు ఉండటంతో ఈసారి కొండా కుటుంబానికి తప్పించుకునే మార్గాలు మూసుకుపోతున్నాయి. పొలిటికల్‌గా షోకాజ్ నోటీసులు, లీగల్‌గా ఓఎస్డీ సుమంత్‌పై కేసులు, పార్టీపరంగా ఎమ్మెల్యేల వ్యతిరేకత?ఈ మూడు వైపుల నుంచి వస్తున్న ఒత్తిడితో కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసే దాకా లేదా రాజీనామా చేయించే దాకా ఈ 'ఆట' ఆగదనే విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి

**బీసీ కార్డు కాపాడుతుందా**

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ, ఆమె కుటుంబ వ్యవహార శైలిపై మొదలైన వివాదం ఇప్పుడు అత్యంత సున్నితమైన సామాజిక, బీసీ సమీకరణాల మలుపు తీసుకుంది. తన కుమార్తె కొండా సుస్మితా పటేల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ కేటాయింపులపై చేసిన ఆరోపణల తర్వాత, తీవ్రమైన రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్న సురేఖ.. తనకు ఉన్న ఏకైక , బలమైన బీసీ కార్డ్ ను బయటకు తీశారు. క్యాబినెట్‌లోని సీనియర్ బీసీ మహిళా మంత్రిగా ఉన్న తనపై 20 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి దాడి చేయించడాన్ని బీసీల వేధింపుగా చిత్రీకరించే ప్రయత్నం సురేఖ చేస్తున్నారు. కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని సురేఖ అంటున్నారు. అంతటితో ఆగకుండా, ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ జెండా మోసిన తమ కుటుంబాన్ని, ఓట్ల శాతం ఎక్కువగా ఉన్న బీసీ వర్గాన్ని తగ్గించేందుకే ఈ కుట్ర జరుగుతోందనే సంకేతాలను కేడర్‌లోకి పంపేలా ఈ వ్యూహం ఉంది.పిల్లలు చేసిన వ్యాఖ్యలకు తల్లిగా నన్ను టార్గెట్ చేయడం బీసీ నాయకత్వాన్ని అణచివేసే కుట్రలో భాగమే అన్న సంకేతాలు ఇవ్వడమే కొండా దంపతుల వ్యూహంగా కనిపిస్తోంది. ఈ బీసీ సెంటిమెంట్ అస్త్రం కొండా సురేఖను పదవి నుంచి కాపాడగలదా అంటే.. ప్రస్తుతానికి అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఈసారి కొండా సురేఖను కాపాడే పరిస్థితి లేదు, సీఎంపై వ్యాఖ్యలు పార్టీ లైన్ దాటాయి అని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. స్వయంగా పీసీసీ అధ్యక్షుడే ఈ రకమైన తీవ్రమైన వ్యాఖ్య చేయడం ద్వారా, అధిష్టానం ఇప్పటికే కొండా సురేఖ విషయంలో ఒక కఠినమైన నిర్ణయానికి వచ్చిందని స్పష్టమవుతోంది.మరోవైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వివాదాన్ని కేవలం వ్యక్తిగత విమర్శగా చూడకుండా పార్టీ క్రమశిక్షణ సమస్యగా మార్చడంలో విజయవంతమయ్యారు. ప్రెస్మీట్‌లో ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు . పార్టీ నిర్ణయమే ఫైనల్ అన్నారు. రేవంత్ సోదరుడి భూములపై సుస్మిత నేరుగా దాడి చేయడం వల్ల, సురేఖకు కేబినెట్‌లో కొనసాగే అర్హత లేదని రేవంత్ అనుకూల ఎమ్మెల్యేలు ఇప్పటికే ప్రెస్మీట్ పెట్టారు. పైగా, కాంగ్రెస్ హైకమాండ్ , ఏఐసీసీ కూడా ప్రభుత్వం సుస్థిరంగా సాగాలంటే సీఎం ప్రాధాన్యతకే మొగ్గు చూపుతాయని చెప్పాల్సిన పని లేదు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత సమీకరణాలు ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో బీసీల ప్రాతినిధ్యం, సమాన అవకాశాలను కాపాడటానికి మహేశ్ కుమార్ గౌడ్ ఇప్పటికే పీసీసీ చీఫ్‌గా ఉన్నారు. అందువల్ల సురేఖను కేబినెట్ నుంచి తప్పించినా, అది కాంగ్రెస్ మొత్తం బీసీలకు వ్యతిరేకం అనే ముద్ర పడకుండా అధిష్టానం కవర్ చేసుకోగలదు. కొండా సురేఖ బీసీ కార్డును ఎంత గట్టిగా పట్టుకున్నప్పటికీ, పార్టీ డిసిప్లినరీ కమిటీ తుది నివేదిక వచ్చాక ఏఐసిసి ఇచ్చే ఆదేశాలే ఆమె రాజకీయాన్ని తేలుస్తాయి. కొండా సురేఖకు మిగిలిన ఏకైక మార్గం.. తన కుమార్తె వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తూ, పీసీసీ, సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పడం లేదా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండటం. లేనిపక్షంలో, బీసీ సెంటిమెంట్ ఎంత పండించినప్పటికీ.. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ నాయకత్వం ఆమెను మంత్రివర్గం నుంచి తొలగించి, పార్టీపరంగా సైడ్ చేయడమే తదుపరి పరిణామంగా మారబోతోం

## ఖైదీతో మహిళా అధికారి న్యూడ్ కాల్....

**బెంగళూరు :** కర్ణాటకలో ఓ మహిళా పోలీస్ అధికారికి సంబంధించిన వీడియో కాల్ వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీసింది. బెళగావిలోని హిండాల్గా సెంట్రల్ జైలులో ఉన్న వ్యక్తితో ఆమె వాట్సాప్ వీడియో కాల్‌లో మాట్లాడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వీడియోలో అధికారి అభ్యంతరకర రీతిలో కనిపించినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో విషయం వెలుగులోకి వచ్చింది. వీడియో వైరల్ కావడంతో పోలీసు శాఖలోనూ చర్చనీయాంశంగా మారింది.తాజా సమాచారం ప్రకారం.. ఈ వ్యవహారానికి సంబంధించి ఆ మహిళా అధికారి బెంగళూరులోని కబ్బన్ పార్క్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. తనకు సంబంధించిన వీడియోను కొందరు వ్యక్తులు రికార్డు చేసి, ఇతరులకు పంపించారని ఆమె ఆరోపించినట్లు రిపోర్టులు చెబుతున్నాయి. ఈ ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.వైరల్ అయిన క్లిప్‌లో మహిళా పోలీస్ అధికారి యూనిఫాంలో కనిపించినట్లు, అనంతరం అభ్యంతరకర స్థితిలో ఉన్న దృశ్యాలు ఉన్నట్లు పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే వీడియో ఎప్పుడు, ఎలా రికార్డు అయింది? దాన్ని ఎవరు బయటకు పంపించారు? ఖైదీ వద్దకు మొబైల్ ఫోన్ ఎలా చేరింది? వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. అందువల్ల సోషల్ మీడియాలో వస్తున్న ప్రతి వాదనను వాస్తవంగా పరిగణించాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.లో కర్ణాటక జైళ్లలో ఖైదీలకు మొబైల్ ఫోన్లు, ఇతర నిషేధిత వస్తువులు ఎలా అందుతున్నాయనే అంశం మరోసారి చర్చకు వచ్చింది.

## గిరిజన అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**ప్రతి గిరిజన తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి శ్రీకారం**

**వనపర్తి** గిరిజనుల సంక్షేమం, అభివృద్ధితో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి అన్నారు.వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ యార్డులో బుధవారం వనపర్తి జిల్లా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి గారు పాల్గొని గిరిజన సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా గిరిజన యువతులు తీజ్ మొలకలతో ఎమ్మెల్యే గారిని సత్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ, తీజ్ పండుగ బంజారా సమాజానికి ఎంతో పవిత్రమైన, ప్రత్యేకమైన పండుగ అని అన్నారు. తీజ్ సందర్భంగా గిరిజన మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో మొలకలను పెంచి, వాటిని పూజించి, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకోవడం బంజారా సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని తెలిపారు.తీజ్ పండుగ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, బంజారా సమాజం యొక్క సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యత, ఆత్మగౌరవానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారుతరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రతి తండాలో సేవాలాల్ గుడి నిర్మాణానికి కృషిగిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో గిరిజన సమాజం అభివృద్ధి

## పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకున్న నైట్ రౌండ్స్ డ్యూటీ ఆఫీసర్స్



**ఉప్పల్ ఆగస్టు 26 ప్రజా జ్యోతి** ఫిర్యాదుదారు అయిన సి. జైపాల్ రెడ్డి ( ఏఎస్ఐ , ఉప్పల్ పోలీస్ స్టేషన్, మల్కాజ్‌గిరి) తెలిపిన వివరాల ప్రకారం: 26-08-2026న రాత్రిపూట గస్తీ విధుల్లో (నైట్ రౌండ్ ఆఫీసర్ డ్యూటీస్) భాగంగా,ఆయన తన సిబ్బంది జి. సైదులు ( పిసి -3023) షర్ఫుద్దీన్ ( హెచ్ జి -1191)తో కలిసి ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతాపూర్ ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్నారు. ఉదయం సుమారు 06:00 గంటల సమయంలో, రామంతాపూర్ లోని అరేనా టవర్స్ సమీపంలో, ౧+07౬6296 రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన ఒక అశోక్ లేలాండ్ వాహనం రామంతాపూర్ నుండి ఉప్పల్ వైపు అనుమానాస్పదంగా వెళ్లడాన్ని వారు గమనించారు. వారు ఆ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, డ్రైవర్ షేక్ దిల్సార్ (తండ్రి: రంజాన్, వయస్సు: 25 ఏళ్లు, వృత్తి: డ్రైవర్, నివాసం: అరంగ్‌ఘాడ్, కటేదాన్, ఫోన్ నం. 6203745556 అని తేలింది. వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో సుమారు 20 క్వింటాళ్ల బరువున్న 50 బస్తాల పిడిఎస్ బియ్యం (ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం) లభించాయి. ఆయన వెంటనే తన పై అధికారులకు సమాచారం అందించి, ఇద్దరు సాక్షులను (పంచ్‌లను) రప్పించారు. ఆ సాక్షుల సమక్షంలో సదరు వ్యక్తిని విచారించగా, తన కుటుంబ అవసరాల కోసం సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి విక్రయించాలని నిర్ణయించుకున్నట్లు నిందితుడు అంగీకరించాడు. తన ప్రణాళిక ప్రకారం, గత కొన్ని నెలలుగా రామంతాపూర్ ప్రాంతంలోని స్థానికుల నుండి కిలోకు రూ. 10 చొప్పున పిడిఎఫ్ బియ్యాన్ని కొనుగోలు చేసి, అవసరమైన వారికి అధిక ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపాడు. ఈ క్రమంలో, తెలంగాణ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే పిడిఎస్ బియ్యం తో సహా నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. అనంతరం, అతని అంగీకార వాంగ్మూలం మరియు స్వాధీన ప్రక్రియకు సంబంధించిన పంచనామాను నమోదు చేసి, నిందితుడి వద్ద ఉన్న సుమారు 20 క్వింటాళ్ల బరువున్న 50 బస్తాల అక్రమ పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని స్వాధీనం చేసుకున్న సరుకును పోలీస్ స్టేషన్‌కు తరలించి, తదుపరి చర్యల నిమిత్తం ఉప్పల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ( ఎస్ హెచ్ ఓ ) ముందు హాజరుపరిచారు.

## నీట్ పీజీ పరీక్షకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

పరీక్షా కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన చేవెళ్ల ఏసిపి కిషన్ గౌడ్





**మొయినాబాద్: ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)** ఆగస్టు 30న ఆదివారం జరగనున్న నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నేపథ్యంలో మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను పోలీసులు బుధవారం పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ముందస్తు చర్యలు చేపట్టారు. మొయినాబాద్ పరిధిలోని గ్లోబల్ ఇంజినీరింగ్ కాలేజ్, వి.జె.ఐ.టి ఇంజినీరింగ్ కాలేజ్, చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పోలీసులు సందర్శించారు. ఆయా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న భద్రతా సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరు, పార్కింగ్ సౌకర్యాలు, అభ్యర్థుల ప్రవేశం, నిష్క్రమణ మార్గాలు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షా సమయంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు నిబంధనలు పాటిస్తూ పోలీసులకు, పరీక్షా సిబ్బందికి సహకరించాలని సూచించారు. నీట్ పీజీ ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు మొయినాబాద్ పోలీసులు అన్ని భద్రతా చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు,

## కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

**కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు.. ఆరుగురు స్పాట్ డెడ్**

**హైదరాబాద్ :** హైదరాబాద్- విజయవాడ హైవేపై కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలో ఘోర ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఐరన్ రాడ్ల లోడుతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో 20 మందికి తీవ్రంగా గాయపడ్డారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు వల్లే ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.హైదరాబాద్- విజయవాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. ముందు వెళ్తున్న కంటైనర్ డీసీఎంను వాహనాన్ని వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులోని ఆరుగురు ప్రయాణికులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలో ఇవాళ తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ నుంచి ఏలూరుకు అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బయల్దేరింది. బస్సుకు ఇద్దరు డ్రైవర్లు ఉండగా.. సూర్యాపేటకు చేరుకోగా డ్రైవర్ ఛేంజ్ అయ్యారు. ఆ తర్వాత బస్సు బయల్దేరగా.. కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలోకి చేరుకోగానే ముందు ఐరన్ రాడ్లతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది. బస్సు రైట్ యాక్సిడెంట్ కాకా.. ఐరన్ రాడ్లు బస్సులోపలికి దూసుకెళ్లాయి. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రయాణికులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లతో కలిపి మొత్తం 42 మంది ప్రయాణికులు ఉన్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొన్నారు. సహాయక చర్యలు చేట్టి తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రితో పాటు విషమంగా ఉన్నవారిని మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ఇతర ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని డాక్టర్లు పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా.. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగి ఉండవచ్చునని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా, ప్రమాదానికి గల కారణాలు, మృతుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.